WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 20 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 233
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

ఇరు దేశాల మధ్య సంబంధాలపై చర్చ
సానుకూల సమావేశంగా ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్టు19(సాక్ష్యం): భారత్-చైనా సంబంధాలలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ- అనంతరం పరిస్థితుల్లో సానుకూల మిగతా 2 లో..



## 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు- ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం లో మిగతా 2 లో..



## ఉపరాష్ట్రపతి కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్19(సాక్ష్యం): ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును మిగతా 3 లో..



# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం

రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం

తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి



హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): పార్టీలకు అతీతంగా తెలుగువాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్థిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. మిగతా 3 లో..

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

- తక్షణమే యూరియా కోటా విడుదల చేయండి
- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వినతి
- పార్లమెంట్ ముందు తెలంగాణ ఎంపిల నిరసన

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా మిగతా 3 లో..

# వరద పోటు

- రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ
- ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత
- ప్రాజెక్టుల సందర్శనకు పర్యాటకులు రాక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర
- జలదిగ్బంధంలోనే ఏడుపాయల
- మంగపేటలో 18.6 సెం.మీ. వర్షపాతం
- పలుచోట్ల నీట మునిగిన పంట చేలు
- కల్వర్టులపై నుంచి పారుతున్న నీరు

హైదరాబాద్,ఆగస్ట్19(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువలు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళు తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రసింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి మిగతా 2 లో..



# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లు

త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు

పిటిషన్లతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో మిగతా 3 లో..



## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్ఆర్‌సి సీరియస్

- నివేదిక సమర్పించాలని ఆదేశం
- తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్ తీగలు తగిలి షాక్ కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. మిగతా 3 లో..

## పెట్రో, డీజిల్‌పై పన్నులు ఎత్తేయాలి

గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

చేనేతపై 5శాతం జీఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి

జీఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కేటీఆర్ లేఖ

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది. ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయలు పెట్రోల్, మిగతా 3 లో..

## ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణకు ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం మిగతా 3 లో..

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం
- వికారాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు



వికారాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. మిగతా 3 లో..

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ,ఆగస్ట్19(సాక్ష్యం): ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు మిగతా 2 లో..

## భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావి

హైదరాబాద్,ఆగస్టు19(సాక్ష్యం): కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు- చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయ రంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు మిగతా 3 లో..



# సంపాదకీయం

## కేంద్రం యూరియా రాజకీయం !

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. వానాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇవ్వాలి..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అవసరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా దొరకకుండా కల్తీలో కబుర్లతో కాలం గడుపుతున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువులు ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతులు అధికకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. ఆహారభద్రత, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచరణ ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవీ చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పరిమాణం కేటాయింపులు తగ్గించిందని ఏపి రైతులు వాపోతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో గతంలో 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేస్తారు. కేంద్ర మంత్రులు, ఎన్డీఏ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్ళు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌ను పంటల సరళిలో చూసి కోటా- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేశాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ –టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# వరద పోటు



మొదటిపేజీ తరువాయి..

నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు– ఎత్తివేసినట్లు– అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు– ఎత్తినట్లు– అధికారులు ప్రకటించారు. మంచిర్యాల



ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు– ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు– పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు– ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు– తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు– అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు– ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు– ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు– వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు– అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు– ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు– వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ–ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ–ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ–ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ–ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷–లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు– తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ–ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు– ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు– వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు– చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఎ÷–లో 39,009 క్యూసెక్కులు ఉండగా.. ఔట్‌ఎ÷–లో 43,466 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 29.917 టీ–ఎంసీలు కాగా.. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా మంగపేటలో 18.6 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదయింది. ఏటూరునాగారం 16.1, వెంకటాపురం (ములుగు)లో 12.1 సెం.మీ., జైనథ్ (ఆదిలాబాద్)లో 11.6, మల్లూరు (ములుగు)లో 11.6 సెం.మీ., వాంకిడి (ఆసిఫాబాద్)లో 11.3, సాత్నాల (ఆదిలాబాద్)లో 11, ములుగు జిల్లా తాడ్వాయిలో 10.4, కన్నాయిగూడెంలో 10.2, ధర్మవరంలో 10.2, మేడారంలో 10.2, ఆదిలాబాద్ జిల్లా సిరికొండ 9.7, రాంనగర్ 8.9, గుడిహత్నూరులో 8.9, జంబుగ (ఆసిఫాబాద్)లో 8.6 సెం.మీ., సర్వాయిపేట (భూపాలపల్లి) 8, ధనోరా (ఆసిఫాబాద్) 7.5, ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో 7.5, కెరమెరిలో 7.3, ఆదిలాబాద్ అర్బన్‌లో 7.1, బిక్నూర్ (కామారెడ్డి) 6.8, వాజేడు (ములుగు) 6.7, ఉట్నూరు (ఆదిలాబాద్) 6.5, సిర్పూర్ (టి) (ఆసిఫాబాద్) 6.4, ఇచ్చోడ 6.3, మెదక్ జిల్లా కాగజ్‌మద్దూరులో 6.2 సెంటీ–మీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

మార్పు వచ్చిందన్నారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు.వాంగ్ యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటినుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది. చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించనున్న 'షాంఘై సహకార సంస్థ' శిఖరాగ్ర సదస్సు సమయంలో జిన్‌పింగ్‌తో సమావేశం కోసం ఎదురు చూస్తున్నాను. భారత్, చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు.. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయని ప్రధాని మోదీ'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ తదితరులతో వాంగ్ యీ సమావేశమైన విషయం తెలిసిందే. పరస్పర గౌరవం, సున్నితత్వం, ప్రయోజనాల ఆధారంగా ఇరుదేశాల సంబంధాలు ముందుకు సాగాలని జైశంకర్ ఆకాంక్షించారు. చైనాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అజిత్ డొభాల్ అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక నివాసం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యిని సాదరంగా ఆహ్వానించారు. ఇది కేవలం ఒక సాధారణ టీ- సమావేశం మాత్రమే కాదు. అత్యంత కీలకమైన దౌత్య సమావేశమని చెప్పవచ్చు.

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు


మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు– కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు– కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు.

## 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందన్నారు. అబ్దుల్ కలామ్ జీ తయారు చేసిన తొలిరాకెట్ 17 టన్నుల లిఫ్ట్‌ఆఫ్ బరువుతో.. 35 కిలోల ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యకు చేర్చింది. కానీ, నేడు 75,000 కిలోల బరువైన పేలోడ్‌ను దిగువ భూకక్ష్యకు చేర్చడంపై పనిచేస్తున్నాం. అందుకు అవసరమైన రాకెట్ 40 అంతస్తుల భవనం అంత ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు- పెరగనుందన్నారు.
ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది. ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా దీనిని అందుకొన్నారు.



# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.
మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్‌ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు.


MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిస్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన [illegible]

| | | | | |
|---|---|---|---|---|
| 1 | ఎల్లందుల వెంకన్న / ఎల్లందుల లత /MHL01090015231/ కరీంనగర్ | [illegible] | 21-05-2025 & రూ.685554/- | 14-08-2025 |
| 2 | శ్రీమతి ఆచూరి స్వేత / ఆచూరి రమేష్ /MHL00720023626/ వరంగల్ | [illegible] | 20-05-2025 & రూ.452520/- | 14-08-2025 |
| 3 | ఎలిగేటి సుజాత / చింతపట్ల సాగర్ రెడ్డి /MHL01090028449/ కరీంనగర్ | [illegible] | 20-05-2025 & రూ.481850/- | 14-08-2025 |
| 4 | తాండ్ర సుగుణ / తాండ్ర అశోక్ /MHL00720039019/ వరంగల్ | [illegible] విస్తీర్ణం 98.66 చదరపు గజాలు (లేదా) 82.49 చదరపు మీటర్లు, ఏ.సి.సి. ప్లింత్ ఏరియా 347.71 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఇంటి నెం.6-63/32A, ఓపెన్ ప్లేస్ ఉన్న ఏ.సి.సి. రూఫ్ హౌస్, తూర్పు-రూపిక సమ్మయ్య బహిరంగ స్థలం, పశ్చిమం-మునిసిపాలిటీ రోడ్డు, దక్షిణం-అర్జం కృష్ణ ఇల్లు & బహిరంగ స్థలం, ఉత్తరం-సుంకరి రాజమ్మ ఇల్లు & బహిరంగ స్థలం. | 20-05-2025 & రూ.735250/- | 14-08-2025 |
| 5 | అందె మధునవ్వ / అందె ప్రశాంత్ /MHL01090039415/ కరీంనగర్ | కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం, ఇందుర్తి గ్రామంలో, పి.ఓ. ఇందుర్తి, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505481 వద్ద 83.77 చదరపు గజాల విస్తీర్ణంలో డోర్ నం. 10-53 యొక్క యావత్తు తూర్పు-సిసి. రోడ్డు, పడమర-అందె రాజయ్య ఇల్లు, దక్షిణం-అందె చంద్రయ్య ఇల్లు, ఉత్తరం-సిసి. రోడ్డు | 20-05-2025 & రూ.483547/- | 14-08-2025 |

తేది: 20 ఆగస్టు 2025 | ప్రదేశం: తెలంగాణ | సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
SAM బ్రాంచ్, 1-7-1, 2వ అంతస్తు, TSR కాంప్లెక్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003

Ref: 7619-LITL-SALE NOTICE 10(A).2025 Date:18.08.2025

అమ్మకపు నోటీసుకు సవరణ
20.08.2025 తేదీ నాటి ఇ-వేలం అమ్మకానికి వాయిదా నోటీసు.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క నియమం 8(6) R/W 9(1) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కోసం 20.08.2025 తేదీ నాటి ఇ-వేలం అమ్మకపు నోటీసును చూడండి. M/s ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ (CIRP కింద కంపెనీ) విషయంలో.

ఈ నోటీసు ద్వారా ప్రజలకు తెలియజేయడానికి ఉద్దేశించినది ఏమిటంటే, కొనుగోలుదారులు డ్యూ-డిలిజెన్స్ పూర్తి చేయడానికి సమయం కోరుతూ చేసిన అభ్యర్థన కారణంగా 20.08.2025న ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగాల్సిన సెక్యూర్డ్ ఆస్తుల ఇ-వేలం అమ్మకం (అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కదానికి 5 నిమిషాల వ్యవధి అపరిమిత పొడిగింపుతో) వాయిదా వేయబడింది.
అసలు అమ్మకపు నోటీసు 31.07.2025న బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీష్) & బిజినెస్ స్టాండర్డ్స్ (హిందీ)లో మరియు 31.07.2025న సాక్ష్యం (తెలుగు)లో ప్రచురించబడింది మరియు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) మరియు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌సైట్: https://baanknet.comలో అప్‌లోడ్ చేయబడింది.

వేలం యొక్క సవరించిన షెడ్యూల్ ఈ క్రింది విధంగా ఉంది:
వేలం తేదీ & సమయం: 06.09.2025, ఉ॥ 11:30 గం॥ల నుండి మ॥ 12:30 గం॥ల వరకు.
(అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కరికి 5 నిమిషాల వ్యవధి అపరిమిత పొడిగింపుతో)

ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ ను 05.09.2025న లేదా అంతకు ముందు సాయంత్రం 05:00 గంటలలోపు జమ చేయాలి.
రిజర్వ్ ధర రూ. 25,39,00,000/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 2,53,90,000/-
ఆసక్తిగల కొనుగోలుదారులు శ్రీ వి సందీప్ కుమార్ చీఫ్ మేనేజర్/శ్రీ కెవి రామకృష్ణ సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్- మొబైల్ నంబర్: 9885660606 / 9963737045, ఏదైనా పని దినాల్లో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చు.
28.07.2025 నాటి వేలం అమ్మకపు నోటీసులోని అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు మారవు. ఏ కారణం చూపకుండానే ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి బ్యాంక్/అధీకృత అధికారికి హక్కు ఉంది.

తేది: 18.08.2025. ప్రదేశం: సికింద్రాబాద్ | అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
ప్లాట్ నం. 28, భ్రమరాంబికా కాలనీ, బీరంగూడ, ఆర్ సి పురం, హైదరాబాద్-502032.
ఫోన్ నం: 08455-280777, ఇమెయిల్: ramachandrapuram@canfinhomes.com వెబ్‌సైట్: www.canfinhomes.com
CIN No. L85110KA1987PLC008699

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం) [(రూల్ 8(1)]

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ ఈ క్రింది తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | రుణగ్రహీతలు: శ్రీ పుట్ట తిరుపతి రెడ్డి తండ్రి పుట్టా రాజి రెడ్డి శ్రీమతి పుట్ట అనిత భర్త పుట్ట తిరుపతి రెడ్డి చిరునామా: ఇం.నం. 2-36/1, అలియాబాద్, షామీర్‌పేట్, మేడ్చల్, తెలంగాణ-500070 | తెలంగాణలోని మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మండలం, అలియాబాద్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నం. 582 & 583 పార్ట్, ప్లాట్ నం. 29 మరియు 30లోని ఫ్లాట్ నం. ఎఫ్-4 యొక్క యావత్తు | 20-05-2025 | ₹ 10,50,664/- పది లక్షల యాభై వేల ఆరు వందల అరవై నాలుగు మాత్రమే | 14-08-2025 |
| 2 | రుణగ్రహీతలు: శ్రీ బిట్ల శివ శంకర్ తండ్రి లేట్ బిట్ల కృష్ణ శ్రీమతి బిట్ల లత భర్త బిట్ల శివ శంకర్ చిరునామా: ఇం.నం.:23-6-852/3, శాలిబండ, శాలిబండ, బహదూర్ పుర, హైదరాబాద్, పిన్ కోడ్ - 500053 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామం & జి.పి., సర్వే నెం. 203, 356/A/1, 2, AAలోని ప్లాట్ నెం. 406 & 407లో, 932 చదరపు అడుగుల(కామన్ ఏరియాలు & కార్ పార్కింగ్) విస్తీర్ణంలో ఉన్న "ఉమా మహేశ్వరి హోమ్స్" యొక్క మొదటి అంతస్తులోని సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ నెం.104, 25 చదరపు గజాల(400 చదరపు గజాలలో) విభజించబడని వాటా భూమితో సహా, ఆర్‌సిసితో రూఫ్‌తో కవర్ చేయబడిన ఇంటి యొక్క యావత్తు. | 02-06-2025 | ₹ 30,05,186/- ముప్పై లక్షల ఐదు వేల ఒక వంద ఎనభై ఆరు మాత్రమే | 14-08-2025 |
| 3 | రుణగ్రహీతలు: శ్రీమతి గౌడి వీణ భర్త గౌడి రాజేష్ చిరునామా: ఇం.నం.:1-58/136/P/2, రాజీవ్ నగర్ కాలనీ, రాంకీ టవర్స్ పక్కన, గచ్చిబౌలి, హైదరాబాద్ హామీదారు: గుడిదేవుని రాఘవేంద్ర స్వామి గౌడ్ తండ్రి వెంకటేష్ గౌడ్ చిరునామా: ఇం. నం:8-193,దర్గా ఖిలింగ్ ఖాన్, కిస్మత్‌పుర, కేవీ రంగారెడ్డి, తెలంగాణ, పిన్‌కోడ్-500030 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామం & జి.పి.లోని "మైత్రి నగర్ కాలనీ" వద్ద సర్వే నెం.200/A, AA, E, EE, ప్లాట్ నెం.189లో, 1100 చదరపు అడుగుల విస్తీర్ణంలో (సాధారణ ప్రాంతాలతో సహా) నిర్మించిన సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ నం.302 మరియు ఒక కార్ పార్కింగ్ స్థలంతో పాటు 31.0 చదరపు గజాల (268 చదరపు గజాలలో) భూమి యొక్క విభజించబడని వాటా యొక్క యావత్తు. | 02-06-2025 | ₹ 37,56,414/- ముప్పై ఏడు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల పద్నాలుగు మాత్రమే | 14-08-2025 |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేది: 20-08-2025
ప్రదేశం: సంగారెడ్డి
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

# కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074,
ఫోన్ నెం.: 040-49501072/7625079163,
ఇ-మెయిల్: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

## అనుబంధము-4-ఎ (రూల్ 9(1)లోని నిబంధలను చూడుము) స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) సదుపాయముల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకంపు ప్రకటన.**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్‌బి నగర్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని డిమాండ్ నోటీసులోని సంబంధిత తేదీల నాటికి సంబంధిత రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి కెన్ ఫిన్ లిమిటెడ్ వారికి రావలసిన దిగువ తెలియజేయబడిన బకాయి మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **తేది: 09.09.2025**న ఇ-వేలము ద్వారా విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి బకాయి మొత్తం | రిజర్వు ధర | బయానా | స్వాధీనతా రకం | ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ దంతోజు శివ తండ్రి దంతోజు కృష్ణ మరియు శ్రీమతి దంతోజు శోబ భర్త శ్రీ దంతోజు కృష్ణ | 04-03-2025 | రూ. 29,12,261/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల పన్నెండు వేల రెండు వందల అరవై ఒక్కటి మాత్రమే) | రూ. 32,60,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షల అరవై వేలు మాత్రమే) | రూ. 3,26,000/- (రూపాయలు మూడు లక్షల ఇరవై ఆరు వేలు మాత్రమే) | భౌతికముగా | ఎస్ఆర్ఓ వనస్థలీపురం క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మం॥, తుర్కయాంజల్ గ్రా॥ వద్ద సర్వే నెం. 269/ఎఎ2ఎలోని ప్లాట్ నెం. 2 తూర్పు భాగములో నిర్మించబడిన 20 చ॥గ॥లు (439 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటా గల 845 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (టూ వీలర్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) గల ఎస్‌వి ఎన్‌క్లేవ్, బ్లాక్-ఎలోని 3వ అంతస్తులోని ప్లాట్ నెం. 302 గల ఇ.నెం. 3-98/ఎ/ఎఫ్/302 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 301. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 2 | శ్రీమతి జె మాలతి, భర్త జె శేఖర్ మరియు శ్రీ జె శేఖర్ తండ్రి జె అల్లాజి | 06-11-2024 | రూ. 34,74,412/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల పన్నెండు మాత్రమే) | రూ. 30,00,000/- (రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే) | రూ. 3,00,000/- (రూపాయలు మూడు లక్షలు మాత్రమే) | భౌతికముగా | రిజిస్ట్రేషన్‌జిల్లా వనస్థలీపురం, తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మం॥, తుర్కయాంజల్‌గ్రా॥ వద్ద సర్వే నెంలు. 4,5,6 6/డి, 6/ఇ, 7/సి మరియు 7/డిలోని "శ్రీ సాయి హోమ్స్‌లోని ప్లాట్ నెంలు. 71 పడమటి భాగము, 72 పడమటి భాగము, 73 పడమటి భాగము మరియు 74 వాయువ్య భాగములలో నిర్మించబడిన 35 చ॥గ॥లు (మొత్తం భూమి 913.69 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటాతో పాటు 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని) గల ఎస్ఎస్‌బి రెసిడెన్సీ-1, 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 206, ఇ.నెం. 7-90/బి1/206 (పిటిఐఎన్ నెం. 1200903077) యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 205, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 74 నైరుతి భాగము, తూర్పు: ప్లాట్ నెం. 71 తూర్పు భాగము, ప్లాట్ నెం. తూర్పు భాగము, ప్లాట్ నెం. 73 తూర్పు భాగము మరియు ప్లాట్ నెం. 74 ఈశాన్య భాగము, పడమర: పొరుగువారి భూమి. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 3 | శ్రీ పటారు ప్రజాపతి తండ్రి శ్రీ పటారు రాంచందర్ మరియు శ్రీమతి పటారు మణిమాల భర్త పటారు ప్రజాపతి | 06-11-2024 | రూ. 40,37,477/- (రూపాయలు నలభై లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఏడు మాత్రమే) | రూ. 26,20,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 2,62,000/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ వద్ద 162.00 చ॥గ॥లు లేదా 135.43 చ॥మీ॥ల విస్తీర్ణములో 20.25 చ॥గ॥లు లేదా 16.93 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు కామన్ ఏరియాలు కలుపుకొని రెండవ అంతస్తులోని ఎస్1 మున్సిపల్ నెం. 1-6-174/72/1/ఎ (పిటిఐఎన్ నెం. 1090135977) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇంటి నెం. 1-6-174/12/1 & 12/1/ఎ & 6'-0" వెడల్పు కామన్ ఖాళీ స్థలం & 1-6-174/12/1 & 12/1/ఎ, పడమర: పొరుగువారి ఇంటి నెం. 1-6-174 /బి/14 & 4'-6' వెడల్పు కామన్ ఖాళీ స్థలం. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఎస్2, దక్షిణం: కారిడార్, తూర్పు: స్టైయిర్‌కేస్, పడమర: కారిడార్. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 4 | శ్రీమతి గూడపర్తి స్వప్న తండ్రి శ్రీ గూడపర్తి యాదగిరి మరియు శ్రీ ఈపురు వినోద్ కుమార్ తండ్రి ఈపురు రాములు | 02-05-2024 | రూ. 41,12,611/- (రూపాయలు నలభై ఒక లక్ష పన్నెండు వేల ఆరు వందల పదకొండు మాత్రమే) | రూ. 26,20,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 2,62,000/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ వద్ద 162 చ॥గ॥లలో 22 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు కామన్ ఏరియాలు కలుపుకొని మొదటి అంతస్తులోని ఎఫ్2 ఇ.నెం. 1-6-174/72/1/ఎ యావదాస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 10 & 9, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 12, పడమర: ప్లాట్ నెం. 14. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. ఎఫ్1, దక్షిణం: కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: రోడ్డు. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 5 | శ్రీ గోల్కొండ పవన్ కుమార్ తండ్రి శ్రీ గోల్కొండ భూపేందర్ మరియు శ్రీమతి నాయిని ఉమాదేవి భర్త గోల్కొండ పవన్ కుమార్ | 02-12-2024 | రూ. 39,91,114/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల నూట పధ్నాలుగు మాత్రమే) | రూ. 26,20,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 2,62,000/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ వద్ద 162 చ॥గ॥లు లేదా 135.43 చ॥మీ॥లలో 20.25 చ॥గ॥లు లేదా 16.93 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు కామన్ ఏరియాలు కలుపుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లోని జి2 మున్సిపల్ ఇ.నెం. 1-6-174/72/1/ఎ (పిటిఐఎన్ నెం. 1090135977) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: ఇ.నెం. 1-6-174/71/1/ఎలోని భాగము, పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, దక్షిణం: 20'-0" అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇంటి నెం. 1-6-174/12/1 & 12/1/ఎ & 6'-0" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, పడమర: పొరుగువారి ఇంటి నెం. 1-6-174 /బి/14. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: జి1, దక్షిణం: కారిడార్, తూర్పు: స్టైయిర్‌కేస్, పడమర: రోడ్డు. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 6 | శ్రీమతి గూడపర్తి పుణ్యవతి భర్త శ్రీ గూడపర్తి శివ కుమార్ మరియు శ్రీ గూడపర్తి శివ కుమార్ తండ్రి గూడపర్తి శంకర్ | 02-05-2024 | రూ. 41,11,195/- (రూపాయలు నలభై ఒక్క లక్ష పదకొండు వేల నూట తొంభై ఐదు మాత్రమే) | రూ. 26,20,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 2,62,000/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ వద్ద 162 చ॥గ॥లలో 22 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా మరియు 850 చ॥అ॥ల విస్తీర్ణము గల మొదటి అంతస్తు ఎఫ్1లోని నెం. 1-6-174/72/1/ఎ యావదాస్తి. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎఫ్1 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఫ్లాట్ నెం. ఎఫ్2. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 10 & 9, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 12, పడమర: ప్లాట్ నెం. 14. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 7 | శ్రీ జాల్న ఆకాష్ తండ్రి జాల్న రాజు మరియు శ్రీమతి జాల్న నీలిమ భర్త జాల్న రాజు | 02-05-2024 | రూ. 26,34,331/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) | రూ. 13,00,000/- (రూపాయలు పదమూడు లక్షలు మాత్రమే) | రూ. 1,30,000/- (రూపాయలు ఒక లక్ష ముప్పై వేలు మాత్రమే) | భౌతికముగా | ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి రెవెన్యూ మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ క్రింద, బోడుప్పల్, హేమా నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 206 నుండి 210 మరియు 212లలోని ప్లాట్ నెం. 82లోని మొత్తం 266.66 చ॥గ॥లలో 20.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు 550 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల ఎస్‌ఎపి రెసిడెన్సీ గల రెండవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 202 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 203, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 6' వెడల్పు కారిడార్. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 83, దక్షిణం: ప్లాట్ నెం. 81, తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 69. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 8 | శ్రీ కంకతి ప్రశాంత్ తండ్రి కె ఎస్ నారాయణ రావ్, శ్రీమతి కంకతి ఉదయరాణి భర్త కంకతి ప్రశాంత్ మరియు కుమారి గంట పూజ తండ్రి శ్రీ గంట వెంకట నారాయణ ప్రసాద్ (హామీదారు 1) శ్రీ పి రాధా కృష్ణ మూర్తి తండ్రి శ్రీ పి. సత్యనారాయణ (హామీదారు 2) | 01-10-2019 | రూ. 91,02,793/- (రూపాయలు తొంభై ఒక లక్ష రెండు వేల ఏడు వందల తొంభై మూడు మాత్రమే) | రూ. 45,00,000/- (రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే) | రూ. 4,50,000/- (రూపాయలు నాలుగు లక్షల యాభై వేలు మాత్రమే) | భౌతికముగా | రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మం॥, ఎల్‌బి నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, నాగోల్, స్నేహపురి కాలనీ వద్ద సర్వే నెం. 102/1లో ఉన్న మొత్తం భూమి 444 చ॥గ॥లు లేదా 371.24 చ॥మీ॥లలో 45.50 చ॥గ॥లు లేదా 38.03 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో నిర్మించబడిన ప్లాట్ నెం. 1 & 2లో 1250 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని) గల గణేష్ ఎన్‌క్లేవ్ గల మొదటి అంతస్తులోని సగం పూర్తైన ఫ్లాట్‌నెం. 103 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 102. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: శ్రీమతి సరోజిని యొక్క ప్లాట్ నెం. 3 మరియు శ్రీ వసంత రావ్ కులకర్ణి ప్లాట్ నెం. 4, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: కుమారి పి. సాయిలకుమారి ఖాళీ భూమి, పడమర: శ్రీ ఎల్. సీతారామయ్య ఖాళీ ప్లాటు. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 9 | శ్రీ సబ్బాని మల్లికార్జున్ తండ్రి సబ్బాని సాయిలు మరియు శ్రీమతి సబ్బాని రాధ భర్త సబ్బాని మల్లికార్జున్ | 02-05-2024 | రూ. 25,11,575/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల పదకొండు వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే) | రూ. 16,00,000/- (రూపాయలు పదహారు లక్షలు మాత్రమే) | రూ. 1,60,000/- (రూపాయలు ఒక లక్ష అరవై వేలు మాత్రమే) | భౌతికముగా | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ క్రింద, మియాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 6లో ఉన్న మొత్తం 572 చ॥గ॥లలో 17 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 26, 27, 28 మరియు 29 భాగములో 650 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని) గల పుల్కండ్ల బాల్ రెడ్డి ఆర్కేడ్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. జి-6 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. జి-7, పడమర: ఫ్లాట్ నెం. జి-5. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 25, దక్షిణం: ప్లాట్ నెం. 29 భాగము, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంలు. 39, 38, 37 & 36. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 10 | శ్రీమతి కుందన్‌పల్లి సరిత భర్త శ్రీ కుందన్‌పల్లి హరి చందర్ మరియు శ్రీ కుందన్‌పల్లి హరి చందర్ తండ్రి కుందన్‌పల్లి రాములు | 02-05-2024 | రూ. 41,17,131/- (రూపాయలు నలభై ఒక లక్ష పదిహేడు వేల నూట ముప్పై ఒక్కటి మాత్రమే) | రూ. 26,20,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 2,62,000/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ వద్ద 162 చ॥గ॥లలో 20.25 చ॥గ॥లు భూమి అవిభాజ్యవాటాతో పాటు కామన్ ఏరియాలు కలుపుకొని రెండవ అంతస్తులోని ఎస్2 మున్సిపల్ ఇ.నెం. 1-6-174/72/1/ఎ (పిటిఐఎన్ నెం. 1090135977) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, దక్షిణం: 20'-0" అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇంటి నెం. 1-6-174/12/1 & 12/1/ఎ & 6'-0" వెడల్పు కామన్ ఖాళీ స్థలం & 1-6-174/12/1 & 12/1/ఎ, పడమర: పొరుగువారి ఇంటి నెం. 1-6-174/బి/14 &4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఫ్లాట్ నెం. ఎస్1. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 11 | శ్రీమతి బొరెడ గాయత్రి భర్త శ్రీ బొరెడ రమేష్ కళ్యాణ్ కుమార్ మరియు శ్రీ బొరెడ రమేష్ కళ్యాణ్ కుమార్ తండ్రి బొరెడ ఆగమయ్య రమేష్ | 02-05-2024 | రూ. 41,19,381/- (రూపాయలు నలభై ఒక లక్ష పంతొమ్మిది వేల మూడు వందల ఎనభై ఒక్కటి మాత్రమే) | రూ. 26,20,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 2,62,000/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ వద్ద 162 చ॥గ॥లలో 22 చ॥గ॥లు భూమి అవిభాజ్యవాటా కలిగి 850 చ॥అ॥ల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని జి1 నెం. 1-6-174/72/1/ఎ యావదాస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 10 & 9, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 12, పడమర: ప్లాట్ నెం. 14. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఫ్లాట్ నెం. జి2. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 12 | శ్రీమతి యామ సంధ్య భర్త యామ మోహన్ మరియు శ్రీ యామ మోహన్ తండ్రి యామ పెద్దఎల్లయ్య | 04-03-2025 | రూ. 27,08,246/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఎనిమిది వేల రెండు వందల నలభై ఆరు మాత్రమే) | రూ. 29,00,000/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షలు మాత్రమే) | రూ. 2,90,000/- (రూపాయలు రెండు లక్షల తొంభై వేలు మాత్రమే) | భౌతికముగా | ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 6లో ఉన్న మొత్తం ఏరియా 882 చ॥గ॥లలో 12 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 49, 50, 51, 2 & 53లలో నిర్మించబడిన 750 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్‌ఏరియాలు మరియు రెండు టూ వీలర్ కార్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని) గల సాన్వి ఎలైట్, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 204 ఇ.నెం. 8-2/2/2/204/ఎ/1 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. 205, పడమర: ఫ్లాట్ నెం. 203, ఉత్తరం: 4 అడుగుల వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం. **తాకట్టు రుణభారాలు: లేవు** |
| 13 | శ్రీమతి సింగంపల్లి సావిత్రి భర్త శ్రీ సింగంపల్లి సత్యనారాయణ మరియు శ్రీ సింగంపల్లి సత్యనారాయణ తండ్రి ఎస్. కృష్ణ మూర్తి | 31-05-2024 | రూ. 37,27,263/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల అరవై మూడు మాత్రమే) | రూ. 22,00,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే) | రూ. 2,20,000/- (రూపాయలు రెండు లక్షల ఇరవై వేలు మాత్రమే) | భౌతికముగా | ఎస్ఆర్ఓ కీసర క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూ మున్సిపాలిటీ క్రింద, కుందన్‌పల్లి గా॥ వద్ద "కె.ఎస్.ఆర్.టౌన్‌షిప్"లోని సర్వే నెంలు. 141 (పి), 142(పి), 144(పి), 145(పి), 146, 147, 148 (పి), 149 (పి), 156(పి), 157 మరియు 158(పి)లలో ఉన్న 26.00 చ॥గ॥లు లేదా 21.73 చ॥మీ॥ల (534.00 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 226 మరియు 227లో గల 800.00 చ॥గ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలు కలుపుకొని మరియు 50.00 చ॥అ॥ల టూ వీలర్ కార్ పార్కింగ్ కలిగిన జెకెవి-కెఎస్ఆర్ ఆర్కేడ్ నందు ఐదవ అంతస్తులో సగం పూర్తైన ఫ్లాట్ నెం. 504 యావదాస్తి. **భూమి సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 225, పడమర: ప్లాట్ నెం. 228, ఉత్తరం: ప్లాట్ నెంలు. 233 మరియు 234, దక్షిణ: 40' అడుగుల వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 6 అడుగుల కామన్ ప్యాసేజ్/ప్రవేశ ద్వారము, ఉత్తరం: ఫ్లాట్ నెం. 503, దక్షిణం: ఖాళీ ప్రదేశం. **తాకట్టు రుణభారాలు: లేవు** |

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనలు అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (www.canfinhomes.com)లో దయచేసి **https://www.canfinhomes.com/SearchAuction.aspx)** వద్ద లభించును. ఇ-వేలంలో పాల్గొనడానికి **www.bankeauctionwizard.com** లింకును రెఫర్ చేయండి.

**తేది: 20.08.2025,**
**ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)**

**సం/- అధీకృత అధికారి,**
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

## ఉపరాష్ట్రపతి కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది.

ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

మొదటిపేజీ తరువాయి..

ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ- పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.

రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

# భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

మొదటిపేజీ తరువాయి..

అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పోలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు-గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు. యూనివర్సిటీ-లో పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రిగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారు, వైస్ చాన్స్ లర్ రాజిరెడ్డి గారు, వ్యవసాయశాఖ సెక్రటరి శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్‌ఆర్‌సి సీరియస్

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. సంబురంగా పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలుపెట్టారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది. పై భాగంలో వేలాడుతున్న కేబుల్ వైర్‌కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్‌ను పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు. వారిని పట్టుకుని ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్ఘటనలో కరెంట్ షాక్ తగిలి మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

## పెట్రో, డీజిల్‌పై పన్నులు ఎత్తేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది.

## ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణకు ఆదేశం

మొదటిపేజీ తరువాయి..

తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు- ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



## ఆపదలో ఉన్న మహిళలకు రక్ష "సఖి సెంటర్ "

### సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న

ఖానాపురం ఆగష్టు19 ( సాక్ష్యం న్యూస్ ) :
ఆపదలో ఉన్న మహిళలకు బాలికలకు రక్షణగా సఖి సెంటర్ లు పనిచేస్తాయని సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట, రాగంపేట గ్రామాలలో గ్రామ సమైక్య సంఘాల సభ్యులతో వరంగల్ సఖి సెంటర్ అద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న గృహహింస, వేధింపులు, దాడులు, ప్రమాదాలకు గురైన





మహిళకు తక్షణవైద్యం, న్యాయ, ఆర్థికసాయం వంటి సేవలు సఖీ సెంటర్లు అందిస్తాయన్నారు. మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ వరంగల్ జిల్లా మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారు సంయుక్తంగా ఈ సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తెలిపారు. మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయన్నారు. తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోస్కో చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత ,సీసీ నూరీన్నీషా , వీఓఏ లత ,రజీత గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.



శివంపేట మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలంలోని వివిధ గ్రామాలలో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని వరదల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వర్షాలు గాలులు ఎక్కువగా సమయాలలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంట్ ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మరో రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సహాయ సహకారాలను పాటించాలన్నారు. మండల ప్రజలు ఇబ్బంది కలిగే చోట మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు అప్రమత్తంగా ఉండి వారికి సహాయ సహకారాలు అందజేయాలని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

## పీఎంఏవై-జి ఇళ్ల భద్రత పై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ ( పీఎంఏవై-జి) కింద గ్రామాల్లో నిర్మించిన ఇళ్లలో భద్రతా సమస్యలు ఉన్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణం సరిగా లేకపోవడం, విద్యుత్ సమస్యలతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు.
2021 నుండి ఇప్పటివరకు పీఎంఏవై-జి కింద దేశంలో ఎన్ని ఇళ్లలో ఇటువంటి సమస్యలు వచ్చాయో రాష్ట్రాల వారీగా వివరాలు ఇవ్వాలని ఎంపీ డాక్టర్ కడియం కవ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్ల భద్రతపై ఎలాంటి చర్యలు చేపట్టారు వాటి వివరాలను కూడా తెలియజేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు . పీఎం ఎవైజీ పథకం కింద లబ్ధిదారులకు 1.20 లక్షల నుండి 1.30 లక్షల వరకు ఇల్లు కట్టుకోవడానికి సహాయం ఇస్తున్నట్టు చెప్పారు. స్థానిక మేస్త్రీలతో ఇళ్లు కట్టించడానికి శిక్షణ ఇస్తున్నామని, ఫిర్యాదులు వస్తే 15 రోజుల్లో పరిష్కరించే విధానం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ "పీఎంఏవై-జి పథకం వల్ల గ్రామీణ కుటుంబాలకు ప్రయోజనాలు ఉన్నప్పటికీ వారి భద్రతా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. బలహీన వర్గాల కుటుంబాలు ప్రమాదంలో పడకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సాండ్ బజార్ ఏర్పాటుతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకెంతో ప్రయోజనం

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ (సాక్ష్యం న్యూస్ ) :
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేసిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 80% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
టీజీఎండిసి అధికారులు మాట్లాడుతూ టీజీఎండిసి పోర్టల్ ద్వారా, లేదా మీసేవ కేంద్రాల ద్వారా, ఆన్లైన్లో ఇసుకను బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.






## యూరియా కేటాయించాలంటూ ఢిల్లీలో తెలంగాణ ఎంపీల ధర్నా

### తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలి
### వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఆగష్టు19(సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ మంగళవారం పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆందోళన చేపట్టారు. 'మా వాటా - మాకు ఇవ్వండి - తెలంగాణ రైతుల్ని కాపాడండి' అని రాసి ఉన్న ప్లకార్డు పట్టుకొని నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ తన అప్రజాస్వామిక విధానాలతో కేంద్ర సర్కార్ తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన వాటాను కేటాయించకుండా రైతుల్లో అయోమయం సృష్టిస్తుందని తద్వారా రాష్ట్ర సర్కర్ ను బద్నాం చేసేందుకు కుట్రలు పన్నుతుందని వరంగల్ ఎంపీ ఆరోపించారు. తాము తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని, కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలని అడుగుతున్నట్టు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయిస్తే.. కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతి నెలా రావాల్సిన వాటా కన్నా తక్కువగా యూరియా సరఫరా చేసి...రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరి వారంలో కేంద్రమంత్రి నడ్డాను తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కలిసి జులైలోనే మొత్తం యూరియాను కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోని బీజేపీ.. రైతు ద్రోహి అని ఫైర్ అయ్యారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు, ఎంపీలకు కనిపించడం లేదా? అని ఎంపీ మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు వరకు యూరియా కోసం మకరద్వార్ ముందు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.




## భూపతిపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సందర్శించిన జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఆగస్ట్19 (సాక్ష్యం న్యూస్ ):
జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.బి. రవి రాథోడ్ గూడూరు మండలం భూపతిపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సదుపాయాలు,




అవసరమైన ఔషధాల నిల్వ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ముఖ్యంగా, తల్లీ-శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, మధుమేహం, రక్తపోటు వంటి అస%శీ%క్రమణ వ్యాధుల తనిఖీ, అలాగే నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిపై సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో సమావేశమై స్థానిక ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యపథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించారు. ఆరోగ్య సిబ్బంది కృషిని అభినందిస్తూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, కాలానుగుణ వ్యాధులు సంక్రమించే సమయం కాబట్టి సిబ్బంది అందరూ అందుబాటులో వుండాలని, అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయబడవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫర్టిలైజర్ షాప్, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19 (సాక్ష్యం న్యూస్):







మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఫర్టిలైజర్ షాప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకి నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతుల నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టు వారీగా పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యా బోధనలు అందించాలన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, పాఠశాల పరిసరాలు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మరుగుదొడ్లు తదితర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం నిత్యం సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు, పిల్లల విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించద్దని, అధిక ధరలకు అమ్మ వద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అమ్మకాలు జరపాలని, రైతులకు అందుబాటు సమయాలలో సంబంధిత ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించాలని, ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే రైతు యొక్క వివరాలు పాసుబుక్ ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు జరపాలని, దుకాణంలోని ఆన్లైన్ ఓపి ఎమ్మెస్, ఫిజికల్ గోడౌన్ నిలువలు కచ్చితంగా ఉండాలన్నారు, స్వయంగా రిజిస్టర్ లను పరిశీలించి ఖచ్చితమైన సమాచారం రైతులకు చేరవేయాలని ఆరోజు స్టాక్ వివరాలు రావలసిన స్టాక్ వివరాలు అన్ని రైతులకు విషయ సూచిక ద్వారా తెలియజేయాలన్నా, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలకు అనుగుణంగా ఫర్టిలైజర్స్ మందుల వినియోగం పూర్తిగా తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, వానాకాలం సీజన్ లో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు, మందుల స్టాక్ వివరాలు సిబ్బంది హాజరు వివరాలు ఆయన పరిశీలించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజన్కు అనుగుణంగా వైద్య కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాలలో వర్షాకాలం వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, ప్రతి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ నిర్వహించి, యూరియా నిలువలను సరిచూసుకోవాలన్నారు, వసతి గృహాలు, పాఠశాలలు క్రమం తప్పకుండా సందర్శించాలన్నారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డోర్నకల్ తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా ముగిసిన

# ఉస్మానియా విశ్వవిద్యాలయ 84వ స్నాతకోత్సవం





**సికింద్రాబాద్, ఆగస్టు 19 (సాక్ష్యం)** 2022 %-% 2023 విద్యాసంవత్సరానికి 58 బంగారు పతకాలు, 2023%-%2024 విద్యా సంవత్సరానికి 63 బంగారు పతకాలు మొత్తం 121 బంగారు పతకాలను విద్యార్థులు... ఓయూ ఛాన్స్ లర్, గవర్నర్, జిష్ణుదేవ్ వర్మ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ నారాయణన్, ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చేతుల మీదుగా అందుకున్నారు. ఆయా విభాగాల్లో పీహెచ్డీ పూర్తి చేసిన 1261 మంది పరిశోధకులు పట్టాలు అందుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనలో కీలక భూమిక పోషిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ కు గౌరవ ఛాన్స్ లర్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ (డాక్టరేట్ ఆఫ్ సైన్స్) అందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అతిపెద్ద సమావేశ మందిరం ఠాగూర్ ఆడిటోరియం రికార్డు స్థాయి పీహెచ్డీ డిగ్రీల ప్రధానోత్సవానికి సాక్ష్యంగా నిలిచింది. 108 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ స్వీకరించటం అత్యంత గౌరవంగా భావిస్తున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ అన్నారు. కిక్కిరిసిన విద్యార్థుల మధ్య ఆయన తన బాల్య స్మృతులు మొదలు తాను ఎదిగిన విధానం, అంతరిక్ష పరిశోధనలో ఇస్రో సాధించిన విజయాలను డాక్టర్ నారాయణన్ వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ మొత్తం ఇస్రోలో పనిచేస్తున్న 20 వేల మంది కృషి ఫలితమని... ఇందుకు ప్రతి ఒక్కరికి సవినయంగా కృతజ్ఞతలు తెలిపారు. పీహెచ్డీ పట్టాలు, బంగారు పతకాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రుల త్యాగాలు, శ్రమ, పట్టుదలకు నమస్కరించారు. పట్టాలతో విద్య ఆగిపోవద్దని ఆకాంక్షించిన నారాయణన్... నిరంతర పరిశోధనలు, అధ్యయనంతోనే ఎంచుకున్న వృత్తుల్లో ఉన్నత అవకాశాలు సాధ్యమని పిలుపునిచ్చారు. భారత అంతరిక్ష పరిశోధనలో మైలురాళ్లను తనదైన శైలిలో వివరిస్తూ... విద్యార్థుల్ని మంత్రముగ్దుల్ని చేశారు. ప్రస్తుతం ఇస్రో విజయాల ముందు ప్రపంచం నివ్వెరపోతోందని... ఇందుకు ఇటీవలి విజయాలే సాక్ష్యమని అన్నారు. ఒకే రాకెట్ ద్వారా 106 శాటిలైట్లను పంపిన ఘనత సహా ఇస్రో సాధించిన ప్రతి విజయం వెనుక బృందస్ఫూర్తి ఉందని గుర్తు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫౌండర్ నిజాం ఉన్నత ఆశయాన్ని గుర్తు చేసిన ఇస్రో ఛైర్మన్... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల త్యాగాలతో ఉన్నత చదవులు చదివిన విద్యార్థులు తిరిగి సమాజాభివృద్ధి, తోటివారికి చేయుతనిచ్చే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి నాయకత్వంలో ఇస్రో సంచనల విజయాలు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సింధూర్ ఆపరేషన్ లో దేశ సైనిక అవసరాలకు అవసరమైన ఖచ్చితత్వమైన సమాచారాన్ని ఇస్రో అందించిందని అన్నారు. టీమ్ వర్క్ తో ఏదైనా సాధ్యమేనని..... ఉస్మానియన్లు సాధిస్తున్న విజయాలనూ ఆయన అభినందించారు. ఓయూ ఛాన్స్ లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.... ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని విజ్ఞానం, పరిశోధనలు సహా విభిన్న రంగాల్లో నైపుణ్యాలకు నెలవుగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఓయూ అలుమ్నీఅత్యంత ధృఢంగా ఉందని... విస్తృత ప్రపంచంలో ఉస్మానియన్లుగా ప్రస్తుతం టార్చ్ బేరర్లుగా ఉన్నారని ప్రశంసించారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నినదిస్తే.... ప్రస్తుత మన ప్రియతమ ప్రధానమంత్రి జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ తో ముందుకు సాగుతున్నారని అన్నారు. పట్టాలు పెందుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిష్ణుదేవ్ వర్మ.... భవిష్యత్తులో ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. స్నాతకోత్సవం ప్రారంభం కాగానో ఉస్మానియా విశ్వవిద్యాలయ నివేదికను ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ప్రవేశపెట్టారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకింగ్, ఇతర ప్రగతి విశేషాలను వివరించారు. న్యాక్ %ూ%o గ్రేడ్ గుర్తింపు, ఎన్ఐఆర్ఎఫ్ 2024 ర్యాంకింగ్ ఓయూకు దక్కిన గౌరవాన్ని వివరించారు. 2025 లో %ఖ% దక్షిణ ఆసియాలో 131 ర్యాంకు దక్కించుకున్నామని నొక్కి చెప్పారు. ఇటీవలే "ప్రతిష్టాత్మక %ూజజు% అవార్డు 2025" సాధించామని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అత్యుత్తుమ ర్యాంకులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహ్మారావు మొదలు, అడోబ్ సీఈఓ శంతను నారాయణన్ వరకు ఎంతో మంది ప్రముఖులు, ఆయా విభాగాల్లో దేశానికి, ప్రపంచానికి నాయకత్వాన్ని ఉస్మానియా అందించిన విషయాన్ని ప్రొఫెసర్ కుమార్ గుర్తు చేశారు. ప్రస్తుతం ఓయూలో చదువుతున్న విద్యార్థుల్లో 64శాతం విద్యార్థినులు ఉన్నరని... ఇది మహిళా సాధికారతకు సూచికగా అభివర్ణించారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్ర విశ్వవిద్యాలయం స్వదేశీ పరిజ్ఞానంతో సెమి కండక్టర్ చిప్ అభివృద్ధి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం సత్తా చాటిందని అన్నారు. ఓయూలో ఉన్న ఆయా విభాగాల పురోగతి, ప్రగతి, నూతన ఆవిష్కరణలను ప్రొఫెసర్ మొలగరం వివరించారు. పట్టాలు పొందిన విద్యార్థులు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా తమ ప్రాంతానికి, దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో 84వ స్నాతకోత్సవం మైలురాయిగా నిలిచింది. 108 ఏళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో మొట్ట మొదటి సారిగా గౌరవ కులపతి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పేరుతో గిరిజన విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన ఆంగ్లంలో అత్యుత్తమ పీహెచ్డీ డిగ్రీని డాక్టర్ కొర్ర పాలెంకో కు అందజేసారు. గిరిజన విద్యార్థులను ప్రోత్సహించే సదుద్దేశంతో మన రాష్ట్ర గవర్నర్ ఈ బంగారు పతకాన్ని ప్రవేశపెట్టారు. ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వంలో కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ గా తమ విశిష్ట సేవలందిస్తున్న దేవసేన తన తండ్రి ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి స్మారక బంగారు పతకాన్ని ఎంబీఏ ఫైనాన్స్ లో డాక్టర్ చిన్నారికి అందజేశారు. ఫొటోలు, సెల్ఫీలతో పట్టాలు పొందిన విద్యార్థులు ఠాగూర్ ఆడిటోరియం, ఆర్ట్స్ కళాశాల ముందు సందడి చేశారు. స్నాతకోత్సవంలో కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన, రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్, పన్నెండు ప్యాకల్టీల డీన్లు వేదికపై ఆసీనులయ్యారు.

# పోలీసుల పహారా నడుమ మిడ్ వేస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ

- సమీప గ్రామస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వని వైనం - ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి హాజరుకాని పలు గ్రామాల ప్రజలు
- ప్రజా అభిప్రాయ సేకరణ కాదు బలవంతపు సేకరణ - సిపిఎం పార్టీ నాయకులు ములకలపల్లి రాములు కామెంట్







**కోదాడ ఆగస్టు 19 : (సాక్ష్యం)** పోలీసుల పహారా నడుమ కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామ పరిధిలో మంగళవారం మిడ్ వేస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ క్వారీ పరిధిలో నల్లబండగూడెం, మంగళతండా ఉన్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మూడు గ్రామాల ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కేవలం కొంతమంది అనుకూలంగా ఉన్న నాయకులకు మాత్రమే సమాచారం ఇచ్చారని ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా నల్లగూడెం గ్రామానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ.... క్వారీ ఏర్పాటుతో మా పొలాలు పూర్తిగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రజాభిప్రాయ సేకరణలో ఈ క్వారీ వారు అనేక హామీలను ఇచ్చారని కానీ వాటిని తుంగలో తొక్కారని ఆరోపించారు. స్థానికులకు ఉద్యోగాలు కలిపిస్తామని చెప్పి అమలు చేయలేదని, గ్రామాల అభివృద్ధికి కూడా సహకరించడం లేదని వారు ఆరోపించారు. క్వారీ నుండి అధిక మోతాదులో లారీలు రహదారులపై తిరుగుతూ రహదారులను పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఇదే విషయమై అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న వారు పట్టించుకోవడంలేదని నేరుగా ప్రజాభిప్రాయ సేకరణలో అడిషనల్ కలెక్టర్ స్పందించి మిడ్ వేస్ట్ కు అనుమతులు ఇవ్వద్దని వారి విజ్ఞప్తి చేశారు.

**ప్రజాభిప్రాయ సేకరణ కాదు బలవంతపు సేకరణ ములకలపల్లి రాములు**

మిడ్ వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా సేకరణ కార్యక్రమం నిజంగా అది కేవలం బలవంతపు సేకరణ మాత్రమే సిపిఎం రాష్ట్ర నాయకులు ములకలపల్లి రాములు అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ క్వారీ అనుమతులను ఏవిధంగా ఇస్తున్నారో అర్థం కావటం లేదని వారు ఆరోపించారు. క్వారీ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారే కానీ ఎక్కడ కార్యరూపం దాల్చడం లేదని ఆరోపించారు. జాతీయ రహదారి పక్కనే ఆనుకుని ఉన్న క్వారీ వచ్చేందుకే రహదారి అధ్వానంగా ఉందని మరి వారి పరిధిలోని గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని వారు విమర్శించారు. పరిశ్రమలకు కమ్యూనిస్టులు వ్యతిరేకం కాదని, కానీ పరిశ్రమల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు ఎన్జీవోలు, మన గ్రామాల రైతుల పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో కన్నుల పండుగ శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుక

**సికింద్రాబాద్, ఆగస్టు 19 (సాక్ష్యం)** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో వైభవంగా శ్రీ కృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణం లోని మల్లాపూర్ లోని న్యూ నరసింహనగర్ బియన్ లతా హాస్పిటల్ దగ్గర వేదిక నిర్మించి గస్టు 16వ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమిరోజు న శ్రీ కృష్ణ ప్రతిమను కొలువు దీర్చి 4 రోజులు జ్ఞాన రీత్యా నిత్య పూజలు చేసి మంగళవారం శ్రీ కృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్య క్రమం ఘనంగా చేయడం జరిగింది. ఊరేగింపు పల్లకి సేవ శ్రీ కృష్ణ ప్రతిమ కొలువు ప్రాంగణం న్యూ నరసింహ నగర్ కమ్యూనిటీ హాల్ నుండి ఎన్టీఆర్ నగర్ మీదుగా మీర్పేట్ మీదుగా శాంతినగర్ నుండి నరసింహ నగర్ మీదుగా మల్లాపూర్ మెయిన్ రోడ్డు లోకి వెళ్లి తిరిగి న్యూ నరసింహ నగర్ కమ్యూనిటీ హాల్ కృష్ణ కొలువు వేదిక ప్రాంగణం వద్దకు చేరుకుంది. మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తుల కోలాటాలు తో, సన్నయిల తో , భగవద్గీత శ్లోక నినాదాల తో , జయ జయ ధ్వానాలు మధ్య ఊరు ఎరిగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, 5 వ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, సిక్స్ డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, జిహెచ్ఎంసి స్థానిక అధికారులు, కార్మికులు, పలు మీడియా ప్రతినిధులు విచ్చేసి పల్లకి ని మోశారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ హైదరాబాద్ ఉత్సవ నిర్వాహకుడు ఎం వెంకట నరసింహారావు, భూలక్ష్మి, దీపారాణి, దేవిశ్రీ, నవనీత, శోభారాణి, అనురాధ, రమాదేవి, దివ్యశ్రీ, ప్రణతి, ప్రమిద, రాజేశ్వరి, కృష్ణవేణి,లక్ష్మి, ఊర్మిళ,హారిక, స్వప్న, సరిత, మాధవచార్యులు, శ్రీరాములు, విజయ్, కుమార్, మురళీ, నరసింహ, గిరి,కుమార్, శ్రీనివాస్, ప్రణయ్ వర్ధన్, కురుమూర్తి,కృష్ణ, అజయ్ తో పాటు ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ శాఖ ప్రతినిధులు, హైదరాబాద్ శాఖ ప్రతినిధులు, ఉప్పల్ శాఖ ప్రతినిధులు, హబ్సిగూడ గూడ శాఖ ప్రతినిధులు, కోదాడ శాఖ ప్రతినిధులు, నల్లగొండ శాఖ ప్రతినిధులు, బాలానగర్ శాఖ ప్రతినిధులు, షాద్నగర్ శాఖ ప్రతినిధులు, న్యూ నరసింహ నగర్ కాలనీ కమిటీ మెంబర్స్, మహిళా సంఘ సభ్యులు, భక్తులు మరియు పలు ఇతర కాలనీల కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకీ మోశారు. ఊరేగింపు ముఖ్య ఉద్దేశ్యం దేవుడే మనిషి గా అవతరించి మనిషి.గా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీ కృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని., ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరేగింపు కార్యక్రమం చేస్తున్నాము అని ప్రబోధ సేవా సమితి సభ్యుల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ హైదరాబాద్ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు ఎం నరసింహారావు పేర్కొన్నారు.



### ఘనంగా సర్దార్ సర్వాయి

## పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**చిట్యాల ఆగస్టు 19(సాక్ష్యం)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన గౌడ సంఘం సభ్యులు అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో

## నాలుగు బంగారు పతకాలు


- అందుకున్న దబ్బీకర్ శిరోలి




**సికింద్రాబాద్, ఆగస్టు 19 (సాక్ష్యం)** అనుకుంటే కానిది ఏమున్నది.. అన్న నానుడికి ఇదే సాక్ష్యం. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ లో దబెకర్ షిరోలి విద్యార్థిని ఒకేసారి 4 గోల్డ్ మెడల్స్ సాధించింది. ఈ మేరకు మంగళవారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మెన్ నారాయనన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా ఈ గోల్డ్ మెడల్స్ ఆమె అందుకుంది. శిరోలి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ డి.ఆనంద్ కుమార్ కూతురు.

## ఆర్టీసీలో పని భారం పెరుగలేదని మేనేజ్మెంట్ ఇచ్చిన స్టేట్మెంట్లో వాస్తవం లేదు

- ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్



**సికింద్రాబాద్, ఆగస్టు 19 (సాక్ష్యం)** ఆర్టీసీలో పని భారం పెరగలేదని మేనేజ్మెంట్ ఇచ్చినటువంటి స్టేట్మెంట్లో నిజం లేదని తెలియజేస్తున్నట్లు ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు నగరంలో మాట్లాడుతూ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నగరాల్లో 10:00 డిస్టిక్ లో 12 16 గంటలు డ్యూటీలు చేస్తున్నారు ఇది వాస్తవం అన్నారు. మేనేజ్మెంట్ తప్పించుకోవడానికి పత్రికా ప్రకటనలు చేయడం సరైనది కాదన్నారు. వాస్తవంగా కార్మికులు డ్యూటీ ఎక్కినప్పటి నుంచి డిపోకు వచ్చేంతవరకు ఏ టైం అయితదో తెలియదన్నారు. అలాంటిది బస్సు బ్రేక్ డౌన్ అయిన ఏ టైం అయినా పూర్తి డ్యూటీ చేయాల్సిందిగా ఆదేశిస్తుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జామ్ అయినప్పటికీ పూర్తిగా డ్యూటీ చేయాలని ఆదేశిస్తుంటారని పేర్కొన్నారు. బస్సు లేక రెండు గంటల ఆలస్యంగా ఇచ్చిన రిపేర్ చేసి ఇచ్చేంతవరకు డిపోలో ఉండాల్సిన పరిస్థితి అన్నారు. తర్వాత ఎంత లేట్ అయినా పర్వాలేదు పూర్తి డ్యూటీ చేయాలని ఆదేశిస్తుంటారని వాపోయారు. ఇలాంటి ఎన్నో సమస్యల మీద ఇబ్బందులు పడుతూ డ్యూటీలు చేస్తున్నటువంటి సోదరీ సోదరీమణులు ఇంటికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఇంతకు ముందుకు ఇలాంటి ఎన్నో స్టేట్మెంట్లు పేపర్ కు రావడం జరిగిందని,అయినా కూడా మేనేజ్మెంట్ పట్టించుకోదన్నారు. అంతేకాదు లీవులు ఒక నెలకి రెండు లీవులు కూడా ఇవ్వకుండా డబల్ డ్యూటీలు చేసే తప్ప స్పెషలాఫీలు క్యాన్సల్ చేసి వీక్లీ ఆఫ్ లు క్యాన్సల్ చేసే తప్ప లీవ్ లు ఇచ్చే పరిస్థితి ఆర్టీసీలో లేదన్నారు. ఎన్నిసార్లు మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎవరు కూడా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అంతేకాదు ఆర్టీసీలో ఛాలెంజ్ పేరుతో డీఎంల సిబల ఒత్తిడి తట్టుకోలేక కార్మికులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. వాటిని కూడా మేనేజ్మెంట్ కాదని చెప్పడం ఇది విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టీసీలో కార్మికులు గొడ్డు చాకిరి చేస్తున్నప్పటికీ వారికి కనకరించకపోవడం చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. ఆర్టీసీలో 16,000 మంది రిటర్మెంట్ అయితే ఇప్పటివరకు రిక్రూట్మెంట్ లేకపోవడం పని భారం పెరుగుతుందా తగ్గుతుందా అనే విషయాన్ని గమనించాలని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జీవీకే యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ పేర్కొన్నారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

### పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ

విజయవాడ,ఆగస్ట్19(సాక్ష్యం): ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు

### పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు

రాజమండ్రి,ఆగస్ట్19(సాక్ష్యం): ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

### మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు

### విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక

విశాఖపట్నం,ఆగస్టు19(సాక్ష్యం): వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

### సుప్రీంలో సునీత లాయర్ వాదన

### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్

న్యూఢిల్లీల్లీ,ఆగస్టు19(సాక్ష్యం): వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు- రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరపున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు- సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు- సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## ఎన్నిక ఏదైనా పోటీకి సిద్ధంగా ఉండాలి

పార్వతీపురం,ఆగస్టు19(సాక్ష్యం): సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ.. పోటీ- ఏదైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ- చేసేందుకు సిద్ధమవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాధవ్ మాట్లాడారు.

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

**సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష**

**గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి**

**ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది**

**మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,ఆగస్టు19(సాక్ష్యం): పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం



తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷-టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# గోపాల్ పురం వద్ద తీరం దాటిన వాయుగుండం

**ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ వర్షాలు**

**భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి**

**పాపికొండల విహారయాత్రకు అధికారుల బ్రేక్**

**వాగులు,వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

విశాఖపట్నం,ఆగస్ట్19(సాక్ష్యం): వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటింది. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు- విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు- అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్రను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతాల్లోని



వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శబరి, గోదావరితోపాటు- దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామచంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతాలోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పో-టె-త్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందించింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పరిస్థితి ఉధృతంగా ఉంది. దీంతో మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 3.25 లక్షల క్యూసెక్కులగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరింది. అందులోభాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు- వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింటైన్ చేస్తున్నట్లు- అధికారులు స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశయానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు-.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ ఎ÷-లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. ఇన్ ఎ÷-లో 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఎ÷-లో 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 0. 8608 టీ-ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. స్పిల్ వే వద్ద 31.680 మీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310మీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సమీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు- అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మంత్రాలయం ఆలయం సమీపంలోని గంగమ్మ గుడి మెట్ల మీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు- చేశారు.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

**అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం**

**వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత**

అమరావతి,ఆగస్టు19(సాక్ష్యం): సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు- చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక



దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్దాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రోజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# అమరావతిపై వైసిపి విష ప్రచారం

**అమరావతి ప్రాంతంలో పర్యటించిన మంత్రి నారాయణ**

అమరావతి,ఆగస్టు19(సాక్ష్యం): జగన్ అండ్ కో విష ప్రచారాలు చేస్తే వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన ఆ 11 సీట్లను కూడా ప్రజలు ఇవ్వరని మంత్రినారాయణ అన్నారు. నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్లు రావా...? అని ప్రశ్నించారు. గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగి పోయినట్లేనా? అని నిలదీశారు. పశ్చిమ బైపాస్‌పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో నీరు నిలిచిపోయిందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై మీ ఏడుపులు ఇకనైనా ఆపాలని హితవు పలికారు. కొండవీటి వాగు ప్రవావాహానికి ఆటంకం వల్ల నీరు నిలిచిపోయిన నీరుకొండ పరిసర ప్రాంతాలను మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. పశ్చిమ బైపాస్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణంతో కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో మట్టిని అడ్డు వేసి వదిలేయడంతో వాగు ప్రవాహానికి ఇబ్బందులు వచ్చాయని వివరించారు. అడ్డుగా ఉన్న మట్టిని తొలగించడంతో పాటు- వెస్ట్ బైపాస్ రోడ్డుకు రెండు చోట్ల గండ్లు కొట్టి నీరు వెళ్లేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందని.. మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటకు వెళ్లిపోయిందని వెల్లడించారు. కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగిస్తున్నామని అన్నారు. కఐ,ఆఉఈ అధికారులు, ఇంజనీర్లు కలిసి కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగించే పనుల్లో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు రాత్రికి మొత్తం నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజధాని అమరావతి మునిగిపోతుందంటు-న్న వారు ఇక్కడికి వచ్చి చూడాలని.. కారణాలు తెలియకుండా మాట్లాడవద్దని హితవు పలికారు. వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు- మాట్లాడితే ప్రజలు సహించరని మంత్రి నారాయణ హెచ్చరించారు.

# కొట్టుకుపోయిన రోడ్డును వెంటనే నిర్మించాలి

బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివ్వంపేట మండల కేంద్రంలోని గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చుట్టుపక్కల ప్రాంతాలలోని చెరువులు, కుంటలు నిండడంతో పాంబండ, పోతులబోగూడ ప్రధాన రహదారి మధ్యలో కల్వర్టు వద్ద రోడ్డు కొట్టుకుపోవడం జరిగింది. ఈ విషయమై ఈరోజు భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు ఆధ్వర్యంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్ ఈ కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాంబండ వెల్దుర్తి రోడ్డు కల్వర్టుతో పాటు రోడ్డు పూర్తిగా తెగిపోయి భారీ గండి ఏర్పడిందని, ఈ రోడ్డుకు నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం నుండి ఇచ్చారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఆ స్థలంలో మూడు చెరువుల నీళ్లు వస్తాయని గమనించకుండా ఆ స్థలంలో వంతెన కట్టకుండా కల్వర్టును నిర్మించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు ఈ విషయాన్ని గమనించి ఇక్కడ వంతెనను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణానికి శివ్వంపేట మండల ప్రజల సౌకర్యం కోసం వేసిన రోడ్డు కల్వర్టుతో పాటు రోడ్డు పూర్తిగా తెగిపోయి భారీ గండి ఏర్పడింది. తెగిపోయిన వెల్దుర్తి, పోతులబోగూడ డబుల్ రోడ్డును పరిశీలించడం జరిగిందని, అధికారులతో రోడ్డు పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, పాంబండ గ్రామ అధ్యక్షులు దుబ్బ శేఖర్, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, భాస్కర్, మల్లేష్ యాదవ్, సుధాకర్, వెంకటేష్, రత్నాకర్, నాగరాజు, విట్టల్ నాయక్, నవీన్, భాను ప్రకాష్, సుమన్, వంశీ, రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ షాపుల ఆకస్మిక తనిఖీలు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు,మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది జిల్లా వ్యాప్తంగా (18) మండలాలలో ఉన్న ఫర్టిలైజర్స్ షాపుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాలు, సూచనల ప్రకారం జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలనే ఉద్దేశంతో జిల్లా డిమాండ్కు అనుగుణంగా ఎన్నింటి ద్వారా తెప్పించడం జరుగుతుందని, ప్రస్తుతం ఫర్టిలైజర్స్ షాపులు, డీలర్లు, ఆగ్రోస్, వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీలలో కలిగిన నిలువలను వారు తనిఖీ చేశారు, రైతుకు అవసరం ఉన్న మేరకు యూరియాను సరఫరా చేయాలని సూచించారు,వారి యొక్క ఆధార్ కార్డు, పాసుబుక్కులు, వివరాల ప్రకారం ఇప్పటివరకు ఎంత తీసుకున్నారు ఇంకా ఎంత అవసరం ఉందనే అంశాలను తనిఖీ చేశారు, ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు, అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మండలం లోని వివిధ ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాద్ పట్టణంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, కేసముద్రం మండల కేంద్రంలోనీ ఆగ్రోస్, ఉప్పరపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర ప్రదేశాలలో అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి అధికారులు మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించబడినందున వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని ఫర్టిలైజర్స్ షాపులను స్టాకు వివరాలను ఆన్లైన్ రిజిస్టర్ నమోదు వివరాలను తనిఖీ చేశారు,యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో ప్రస్తుతం ఉన్న యూరియా వివరాల నమోదును ప్రజలకు తెలియపరచాలని, నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, సూచించారు,

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (సాక్ష్యంన్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బొత్తల తండాలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పల్లె దవాఖాన డాక్టర్ స్వామి పాల్గొని సుమారు 150 మంది రోగులకు పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పగటిపూట దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వాధ్యులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణ,జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర,సూపర్ వైజర్లు,ఏఎన్ఎంలు,పెద్దలు,యూత్ సభ్యులు, గ్రూపు సభ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1 న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

– పీ ఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (సాక్ష్యం న్యూస్)** సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యములో సెప్టెంబర్ 01 వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,మరిపెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ.అనంతరావు మరిపెడ పిఆర్టీయూ శ్రేణులతో కలిసి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది అన్నారు. సీపీస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, సీపీస్ రద్దు అయ్యేంత వరకు పి ఆర్టీయూ పోరాటం సాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న జరిగే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేస్తున్నందున మండలం లోని పిఆర్టీయూ ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ధర్నాని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేయాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య,సునీల్ కుమార్, దత్త ప్రసాద్, జిల్లా బాధ్యులు గండి.కరుణాకర్, సరోజ, గుర్రం వెంకన్న, మండల బాధ్యులు లెనిన్, రవి, జహేదా బేగం, శ్రీను, మంగిలాల్, వెంకటేశ్వరావు, రాజకుమారి, స్వప్న, శౌరి నివేదిత, ప్రకాష్, శ్రీశైలం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూషిక వాహన భక్తమండలి 4వ వార్షికోత్సవ ఉత్సవాలు

6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు అంబటి కృష్ణ

**మిర్యాలగూడ ఆగష్టు 19(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని 6 వ వార్డ్ ఇందిరమ్మ కాలినీ లే అవుట్ 1 లో మూషిక వాహన భక్తమండలి 4వ వార్షికోత్సవం వినాయక చవితి నిర్వహించుటకు కమిటీ సమావేశం జరిగింది అనంతరం వారు జెండా ఎగరావేసిపండగ కార్యక్రమం మొదలు పెట్టారు అనంతరం వారు మాట్లాడుతూ 6వ వార్డులోని ప్రజలందరికీ మంచి జరగాలని 6వ వార్డ్ ప్రజలకు వినాయకుని ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు ప్రజలందరూ ఇట్టి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుని కృపకు పాత్రులు కావాలని అంబటి కృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో వంగాల శ్రీనివాసరెడ్డి ఒంటెద్దు లక్ష్మారెడ్డి కోతి ఉపేందర్ కప్పెర భూపతిరెడ్డి పసుపులేటి సైదులు కప్పెర శ్రీనివాసరెడ్డి మెడ సాని నాగు మధు నాయక్ నగేష్ గోనెనారాయణ పతాని కృష్ణ సైదులు యాదవ్ మరియు కాలనీ పెద్దలు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ 6వ వార్డ్ అధ్యక్షులు అంబటి కృష్ణ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు కాలనీ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పదిలో ఉత్తమ మార్కులు

# సాధించిన విద్యార్థులకు సన్మానం

గోరుతి ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు అందజేత



**చిట్యాల ఆగస్టు 19(సాక్ష్యం)** చిట్యాల మండలంలో ఏపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిజామాబాద్ కు చెందిన గోరుతీ ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో (2024-25) పదవ తరగతికి లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఉప్పల అజయ్,వలిగోండ గాయత్రి, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి మెమొంటో తోపాటు ప్రథమ స్థానం ఐదు వేలు,ద్వితీయ స్థానం మూడు వేలు నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబిహ,ట్రస్ట్ చైర్మన్ తిరుపతిరెడ్డి,సభ్యులు వెంకటేష్ గౌడ్,సాయన్న,పరమేష్ గౌడ్,నాజర్,ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి,గోపాల్ రెడ్డి,చంద్రారెడ్డి వహీద్,నరసయ్య,లీలావతి వాలంటరీ చందన,గ్రామ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు గుమ్మి కృష్ణారెడ్డి,పాలెం సత్తయ్య, మాజీ సర్పంచ్ తాటి సరోజన రవీందర్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వలిగొండ పద్మ, వలిగొండ సునీత, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ప్రభుత్వ భూముల కబ్జా

ఎమ్మార్వో ఇరిగేషన్ డిఈలకు వినతి పత్రాల సమర్పణ





**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 19(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్లగడ్డ 3వ వార్డులోని ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో సర్వేనెంబర్ 60,61, లోని 3.14 గుంటలు (మల్లె తోట) ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలిపారు లేఔట్ 05 మరియు 07 లోని(వాటర్ ట్యాంక్, పార్క్ ఏరియా) ప్రభుత్వ సీలింగ్ భూమిని కొందరు భూభాకాసురులు సుమారు నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసి అమాయకపు ప్రజలకు తక్కువ డబ్బులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు ఇట్టి సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని గతంలో అధికారులకు ఫిర్యాదులు చేయగా నామమాత్రపు సర్వేలు చేసి అక్రమ కట్టడాలను కూల్చివేసి హద్దులు ఏర్పాటు చేసిన మరల యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు ప్రభుత్వం వారు పెట్టిన బోర్డును సైతం తొలగించి కబ్జాదారులు మితిమీరి పోతున్నారు అయినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని వున్న సర్వే నెంబర్ 519 చిన్న చెరువు పక్కన భూమిని మరియు 118 లోని నిర్మాణాల వల్ల పందిళ్ళపల్లి చెరువు కు సంబంధించిన తూము కాలువను సైతం ఆక్రమించి వెంచర్ యొక్క ప్రహరీలు నిర్మించి విక్రయాలు చేపడుతున్నారని ఎమ్మార్వో కి మరియు ఇరిగేషన్ డిఈ లకు సమాచార హక్కుల సాధన స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు చిలుముల కొండలు ఫిర్యాదు చేయడం జరిగింది అలాగే ఇట్టి భూ బకాసురుల నుండి అమాయక ప్రజలను కాపాడాలని కోరడం జరిగింది.

# దేవాలయ భూములను రక్షించాలి

– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్: చేకూరు గణేష్

– ఆక్రమణ గురవుతున్న దేవాలయ భూములను కాపాడాలని కలెక్టర్ వినతిపత్రం





**చిట్యాల ఆగస్టు 19(సాక్ష్యం)** చిట్యాల మండలం పెద్దకాపతి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూములను 201 సర్వే నెంబర్లు ఉన్నటువంటి 102 ఎకరాల దేవాలయ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ అనంతరం మాట్లాడుతూ దేవాలయ భూముల నుండి యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామం లో ఏర్పాటు చేయనున్న కాలుష్య పరిశ్రమను అలాగే వెంచర్ల నిర్మాణానికి దేవాలయ భూముల నుండి 100 ఫీట్ల వెడల్పుతో సుమారు 5 కిలోమీటర్లు మేర జాతీయ రహదారి 65 వరకు తార రోడ్డు నిర్మాణ పనులను అక్రమంగా చేపట్టడం జరుగుతుంది. ఈ పనులపై పలుమార్లు అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు అందరూ కలిసి పనులను అడ్డుకున్న కూడా అదే విధంగా పనులు ఆపకుండా చేపడుతున్నారు అలాగే 109 200 సర్వే నెంబర్లలో దేవాలయ భూములను ఆక్రమించుకొని హోటల్ నిర్మాణం చేపడుతున్నారు ఈ విషయంపై విచారణ జరిపి పనులను వెంటనే నిలిపివేసి కోట్లాది రూపాయల విలువ చేసే భూములను కాపాడి భూములను ఆక్రమించుకున్న అక్రమ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏర్పుల రాకేష్,ఏర్పుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ

# ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు



**చిట్యాల ఆగస్టు 19(సాక్ష్యం)** చిట్యాల పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం నాడు చిట్యాల మండల ఫోటో%ఽ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనకదుర్గ ఆలయం వద్ద లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, రాష్ట్ర మహిళా సహకార కార్యదర్శి ఏళ్ల మాధవి,జిల్లా ప్రచార కార్యదర్శి ముప్పా సుఖేందర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఆనంద్, మండల అధ్యక్షుడు దేవనబోయిన సైదులు యాదవ్,ప్రధాన కార్యదర్శి కూరాకుల సుధీర్,కోశాధికారి చొప్పరి లింగస్వామి,సిలువేరు కృష్ణ, గాలి యాదగిరి,ఎద్దు శేఖర్, ఏనుగు రవీందర్ రెడ్డి,గంజి వేణు, జట్టంగి శేఖర్,మునగాల శ్రీకాంత్, అవిశెట్టి మల్లేష్, పంగరెక్క ప్రణయ్, చిరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకుండా ఓయూకు వస్తే రేవంత్ రెడ్డిని అడ్డుకుంటాం: నల్గొండ అంజి



**సికింద్రాబాద్, ఆగస్టు 19 (సాక్ష్యం)..** విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన [illegible] నెరవేర్చకుండా [illegible] యూనివర్సిటీకి వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడ్డుకుంటామని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తూ ఏ ముఖం పెట్టుకుని వర్సిటీకి వస్తాడని ప్రశ్నించారు. ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా పేద విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, సమస్యలను పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరవై నెలల పాలనలో కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను రాజకీయాలకు వాడుకుని నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాహుల్గాంధీని సిటీ లైబ్రేరీకి తీసుకురావడంతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అట్టహాసంగా ప్రకటించి, ఆచరణలో మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్లు విడుదల చేసి, పరీక్షలు నిర్వహించిన వారికి ఆర్డర్ కాపీలు అందజేసి తమ ఖాతాలో వేసుకోవడం రేవంత్ రెడ్డి కే చెల్లిందని దుయ్యబట్టారు. గతంలో ఓయూ విద్యార్థులను బీరు, బిర్యానీ బ్యాచ్ అంటూ అవమానించిన రేవంత్ స్వార్థ రాజకీయాల కోసం ఓయూను వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వర్సిటీ సమస్యలు పరిష్కరించిన తరువాతే ఓయూ గడ్డపై కాలుమోపాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఎంతమంది పోలీసు బందోబస్తు మధ్య వచ్చినా విద్యార్థుల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు.

## నేడు జరిగే వైద్య శిబిరంకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం

**సాక్ష్యం, వేములవాడ:** వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ పాత్రికేయులు



మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ శుక్రవారం రోజున జరిగే ఉచిత మెగా వైద్య శిబిరానికి రావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం పలికారు. వైద్య శిబిర నిర్వహణపై క్లుప్తంగా వివరించారు. దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఆర్గనైజ్ సెక్రెటరీ విష్ణు పాల్గొన్నారు.




## ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు

– గణేష్ యాదవ్‌ను సన్మానించిన బలరామ్ యాదవ్



**శేరిలింగంపల్లి, సాక్ష్యం** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ కి చెందిన గణేష్ యాదవ్ ను సన్మానించడం జరిగింది.గత 15 సంవత్సరాలు గా బొటానికల్ గార్డెన్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలలో సరైన రోడ్డు సౌకర్యం లేని సమయం నుండి కొండాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫోటో అంటే ఈ భూ ప్రపంచం పై మనిషి జ్ఞాపకాన్ని రూపాన్ని చూపించేదే ఫోటోగ్రఫీ, ఇలాంటి మంచి వృత్తిని ఎంచుకొని ప్రతి ఒక్కరితో స్నేహ భావంగా మెదిలే గణేష్ ను ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాలువతో సన్మానించడం జరిగింది,మరియు శ్రీనివాస్, నవీన్ ను కూడా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బలరామ్ యాదవ్ మరియు రమేష్ యాదవ్ నాగరాజ్ యాదవ్ వెంకటేశ్వర్లు అవదీష్ నారాయణ జయపాల్ రెడ్డి అశోక్ సన్నీ యాదవ్ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు,

## బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ కలయిక

కొమిరిశెట్టి సాయిబాబా




**శేరిలింగంపల్లి, సాక్ష్యం** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అల్విన్ క్రాస్ రోడ్స్ అతిథి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా,సూచనలు సలహాలు తెలుసుకోవడం జరిగింది.నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగిందనీ.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ మరియు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి,రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్,జమీర్,రోజా,కిరణ్ యాదవ్, బాబు మియా,భద్రయ్య,రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్ మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## వారం రోజుల్లో భూభారతి దరఖాస్తులను పరిష్కారించాలి

– వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ఆగస్టు 19(సాక్ష్యం న్యూస్ ) :** వారం రోజుల్లో భూభారతి దరఖాస్తుల పరిష్కారం ను పూర్తి చేయాలని, పరిష్కరించలేని దరఖాస్తుల వివరాల నివేదికలను తయారు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, వివిధ మండలాల తహశీల్దార్లతోనిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని భూభారతి దరఖాస్తుల పెండెన్సీ పై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓ ల పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్ల వద్ద పెండింగ్ కేసుల వివరాలు మరియు పెండెన్సీకి గల కారణాల పై సమీక్ష నిర్వహించి వారం రోజుల్లో భూభారతి దరఖాస్తుల పరిష్కారం ను పూర్తి చేయాలని, పరిష్కరించలేని దరఖాస్తుల వివరాల నివేదికలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తాసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ రికార్డుల భద్రత విషయంలో జాగ్రత్తలు వహించాల్సిందిగా సూచించారు. మండల తహసిల్దార్ల కార్యాలయాలలో విధిగా నిర్వహించవలసిన రిజిస్టర్లను తప్పనిసరి నిర్వహించడం పాటు బయోమెట్రిక్ అటెండెన్స్ , పర్సనల్ రిజిస్టర్, రికార్డ్ మెయింటెనెన్స్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత తహసీల్దారులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, కలెక్టరేట్ సెక్షన్ సూపరిండెంట్స్ వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ,ఉమారాణి, వివిధ మండలాలు తహశీల్దార్లు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మకు మత్తడి పోచమ్మకు ప్రత్యేక పూజలు

పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపైన వెలిసిన కట్ట మైసమ్మకు మరియు మత్తడి పోచమ్మకు శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, మరియు పెద్ద మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్, తాజా గ్రామ వార్డు సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, లక్ష్మీనారాయణ, కుంట రాజు, తదితర గ్రామ వార్డు సభ్యులు. మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మండల స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణా

– మండల విద్యాధికారి ఎన్ శంకర్






**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మంగళవారం రోజున ప్రతి గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం మరియు స్వయం సహాయక సంఘం లీడర్ లకు ఉల్లాస్ కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ప్రతి మనిషి జీవితంలో ప్రాథమిక విద్య అత్యంత కీలకమైనదని, ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా ఉండాలి అంటే అందరూ చదువుకొని ఉండాలని, ప్రతి గ్రామంలో 15 సంవత్సరాల పైబడి,ఇంతవరకు చదువుకోని వారు చదువుకోవడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం "ఉల్లాస్" అని తెలిపారు.ఉల్లాస్ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు,స్వయం సహాయక సంఘాలు లీడర్,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద కార్యకర్తలు భాగస్వాములై ఉండి, ప్రతి గ్రామం ని ఒక యూనిట్ గా తీసుకొని స్వచ్ఛంద వాలంటీర్ ల సహాయం తో నిరక్షరాస్యులని అక్షరాస్యులుగా తయారు చేయడం, చదివించడం మరియు వారు సర్టిఫికెట్ పొందే అవకాశం జరుగుతుందని, తద్వారా పై చదువులు కొనసాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం సామాజిక చైతన్య కేంద్రం మరియు అక్షరాస్యత కేంద్రాల ను నిర్వహణ కమిటీల ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఉల్లాస్ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ వెంకట స్వామి, వెంకటేశం డిపిఎం ఫైనాన్స్, మండల ఏ.పి.యం శ్రీనివాసరావు, ఆర్పీలు సురేష్,మహేష్, హెచ్.ఎంలు టీచర్స్, డ్వాక్రా సంఘం లీడర్స్, ఎంఆర్సి స్టాఫ్ మరియు సిఆర్పీలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## సబ్ కలెక్టర్‌ను సన్మానించిన అంగన్వాడీ టీచర్లు



**నారాయణ ఖేడ్ ఆగష్టు 19( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా భారతిని గారిని సన్మానించిన అంగన్వాడీ టీచర్లు ఈ సందర్భంగా నూతనంగా సబ్ కలెక్టర్ ఏర్పాటు చేయడంతో సబ్ కలెక్టర్ గారిని నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మేడం గారు మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు అంగన్వాడి పిల్లలను అంగన్వాడీ సెంటర్లో ఆడుతూ పాడుతూ కార్యక్రమాలు నిర్వహించా లన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణకుమారి నిర్మల విద్యావతి పుణ్యవతి రాధా సంగీత జ్యోతి విద్యావతి రుక్మిణి ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి సతీష్ రాము ఆశోక్ తదితరులు పాల్గొన్నారు

## కాంజిపూర్ గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి



**నారాయణఖేడ్ ఆగష్టు 19( సాక్ష్యం న్యూస్ )** కాంజిపూర్ తాండ లో గత సంవత్సరం నుండి ఎలాంటి పనులు చేపించకపోవడం దుర్మార్గమని కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం కాంజిపూర్ తాండ గ్రామ పంచాయతి కార్యదర్శి రోజు విధులు నిర్వహిస్తుంది కానీ గ్రామంలో ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే లాగా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని గ్రామ తండ వాసులు కోరితే బడ్జెట్ లేదని చేతులు ఎత్తేస్తుందని అన్నారు గత సంవత్సరం నుండి బడ్జెట్ రాలేదా అని ప్రశ్నించారు బోర్ పాడైతే ప్రజలే బాగు చేసుకున్నారని అన్నారు కనీసం గ్రామంలో వర్షం కి కొట్టుకొచ్చిన మట్టి సిసి రోడ్ పై నిలవడంతో బురద మాయంగా తయారయిందని బురదలో గ్రామస్తులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు గడ్డి పేరుకుపోయింది వీధి దీపాలు కూడా పెట్టడం లేదు ఇన్ని సమస్యలతో తాండ వాసులు ఇబ్బందులు పడుతున్నారు ఫోన్ చేస్తే బెదిరింపులకు పాల్పడుతుందని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా పై అధికారి సెక్రటరీ తో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అన్నారు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారి కోరారు

## ఖేడ్‌లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**నారాయణ ఖేడ్ ఆగష్టు 19 ( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలో 188వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ లు మంగల్పేట్ లోని భవాని మందిరం నుండి పట్టణంలోని రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం కేక్ ను కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలియజేసుకున్నారు. అనంతరం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ మరియు వీడియోగ్రఫీ నారాయణఖేడ్ అధ్యక్షుడు బీరప్ప యాదవ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని మనం తీసిన ఫోటోలే చిరకాలం జ్ఞాపకాలుగా మిగులుతాయని తెలిపారు. మనం ఒకరినొకరు కలిసిమెలిసి సంఘటితమై ఉన్నప్పుడే మంచి లాభాలు అర్జించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన రోడ్డును పంట పొలాలను పరిశీలన

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పోతులగూడ ప్రధాన రహదారి మధ్యలో కల్వేట్ మరియు గుండ్లపల్లి లోని వరి పంట పొలాలను మెదక్ జిల్లా రాహుల్ రాజ్ పరిశీలించారు. వర్షాలు వరదల కారణంగాకోతకు గురి అయిన నీటి కాలువ యుద్ధ ప్రాతి పతికిన తాత్కాలి మరమ్మత్తులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శివంపేట్ మండలం నుండి ఉసిరిక పల్లి వెళ్లే దారిలో వర్షాల వల్ల రోడ్డు డ్యామేజ్ అయిన దానిని ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించిన అనంతరం గుండ్లపల్లి పొలాల్లోకి నీటి కాల్వ తెగిపోయిన దాన్ని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులను క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. అప్రమత్తతే సంపూర్ణ రక్ష అనే నినాదంతో ప్రజలందరూ అధికారులకు సహకరించాలన్నారు. పొంగుతున్న వాగులు చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాల గురి కావద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి తిరగవద్దని సూచించారు.గండ్లపల్లి పొలాల్లో నీటి కాలువ గండిని పరిశీలిస్తూ తాత్కాలిక మరమ్మతులపై దృష్టి పెట్టామని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతుల పొలాలకు వరద నీటి వలన ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాసాని జ్ఞానేశ్వర్‌ను సన్మానించిన నేతలు



**హైదరాబాద్, ఆగస్టు 19, ( సాక్ష్యం న్యూస్ ) :** మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఎంఐఎం ముషీరాబాద్ నియోజకవర్గం నాయకులు ఎండి.జహంగీర్, వైఎస్.షరీఫ్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు జహంగీర్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీగా, టిటిడిపి అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పదవులను నిర్వహించారన్నారు. ప్రజా సేవ పట్ల నిరంతరం నిబద్ధతను ప్రదర్శిస్తున్న నాయకుడు కాసాని అని అన్నారు.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు

## సాకారంతో విద్యుత్ దీపాల ఏర్పాటు

6వ వార్డ్ అధ్యకుడు అంబటి కృష్ణ

**మిర్యాలగూడ రూరల్ ఆగష్టు 19(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని 6వ వార్డ్ ఇందిరమ్మ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వీధి దీపాలు వెలగనిచోట కొత్త విద్యుత్ దీపాలు వేయించి మరియు వర్షాకాలం కారణంగా స్తంభాల వైర్లు ఎక్కడైనా డ్యామేజ్ ఉన్నాయా లేవా అని చెక్ చేయించి విద్యుత్ దీపాలు లేని 6వ వార్డులోని ప్రతి బజారులో కొత్త విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించడం జరిగింది ఇట్టి విషయం పై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు కొన్ని ఏరియాలలో విద్యుత్ దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం అన్నారు ఆ సమస్య తెలుసుకొని 6వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి కృష్ణ పట్టణ అధ్యక్షుల దృష్టికి తీసుకుపోగా వెంటనే వేణుగోపాల్ రెడ్డి స్పందించి లైట్లు వేయించడం పై కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో ఆరో వార్డ్ అధ్యక్షుడు అంబటి కృష్ణ మస్తాన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాలనీ పెద్దలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ఖానాపురం ఆగష్టు19(సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం – నర్సంపేట జాతీయ రహదారిపై గల బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా దున్నపోతుల వాసు అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన దున్నపోతులవాసు (20) నర్సంపేట నుండి ఖానాపురం వైపు బైక్ పై తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి పైనుండి వెళ్ళినట్లుగా తెలుస్తోంది. దీంతో వాసు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో బాధిత కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి ఎస్ ఐ రఘుపతి చేరుకుని విచారణ జరుపుతున్నారు.



# సెంచరీతో తొడగొట్టిన పృథ్వీ షా

బీసీసీఐ వద్దని పక్క పెట్టినా.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు మాకొద్దంటూ తప్పించినా.. పృథ్వీ షా మాత్రం క్రికెట్‌లో ఎక్కడో ఒక చోట రాణించాలని కోరుకుంటూనే ఉన్నాడు. తన సత్తా చాటాలని తెగ ఆరాటపడుతున్నాడు. ఇప్పటికే తన సొంత రాష్ట్రం ముంబైను వదిలేసిన షా.. మహారాష్ట్ర తరపున బరిలోకి దిగాడు. అయితే, ఈ మార్పు తనకు కలపి వచ్చింది. బుచ్చిబాబు ట్రోఫీలో మహారాష్ట్ర తరపున పృథ్వీ షా అద్భుతమైన సెంచరీ సాధించాడు. షా తొలిసారి మహారాష్ట్ర జట్టు తరపున ఒక మ్యాచ్ ఆడాడు. అతను తన తొలి మ్యాచ్‌లోనే అద్భుతాలు చేశాడు. ఛత్తీస్‌గఢ్‌పై షా 111 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో షా 141 బంతులు ఆడాడు. అతని స్ట్రైక్ రేట్ 78



కంటే ఎక్కువగా ఉంది. అతను ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు.క్లిష్ట సమయంలో సెంచరీ చేయడం వల్ల పృథ్వీ షా ఇన్నింగ్స్ కూడా అద్భుతంగా ఉంది. మహారాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ పేక మేడల్లా పడిపోతున్నప్పుడు, షా దూకుడుగా బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లను వెనక్కి నెట్టాడు. మహారాష్ట్ర కేవలం 86 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఐదుగురు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లో నలుగురు 10, 4, 1, 0 మాత్రమే సాధించగలిగారు. రుతురాజ్ గైక్వాడ్ కూడా కేవలం 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కానీ, షా దూకుడుగా బ్యాటింగ్ చేయడం ద్వారా మహారాష్ట్రను ఆటలో నిలబెట్టాడు. షా ఔట్ అయినప్పుడు, మహారాష్ట్ర స్కోరు 166 పరుగులు. అందులో అతని సహకారం 111 పరుగులు. పృథ్వీ షా ఇటీవల ముంబై దేశీయ జట్టును విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. ఫిట్‌నెస్ సరిగా లేకపోవడంతో అతను రంజీ ట్రోఫీ నుంచి తొలగించబడ్డాడు. ఆ తర్వాత, షా ఒక కీలక నిర్ణయం తీసుకొని మహారాష్ట్ర జట్టులో చేరాడు. మొదటి మ్యాచ్‌లోనే తన క్లాస్‌ని చూపించాడు. పృథ్వీ షా పెద్ద లక్ష్యం టీమ్ ఇండియాకు తిరిగి రావడమే. అతను చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను అలాంటి ఇన్నింగ్స్‌లు ఆడటం కొనసాగిస్తే, సెలెక్టర్లు అతన్ని మళ్ళీ ఎంపిక చేసుకోవడం తప్పనిసరి అవుతుంది.

# ప్రసిద్ధ్ కృష్ణ విషయంలో నిర్ణయాలు కరెక్ట్ కాదు

## గంభీర్, మోర్కెల్ పై భరత్ అరుణ్ సీరియస్



టీమ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పై టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ సీరియస్ అయ్యాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో పేసర్ ప్రసిధ్ కృష్ణ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు కరెక్ట్ కాదని విమర్శించాడు. ప్రసిధ్ కృష్ణ తన బౌలింగ్ లెంగ్త్‌ను మార్చుకుని, బాగా బౌలింగ్ చేస్తున్న టైమ్‌లోనే అతన్ని పక్కనపెట్టేశారని అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయంతో అతని రిథమ్ పోయిందని, గ్రోత్ ఆగిపోయిందని భరత్ అరుణ్ అసహనం వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌తో ఆడిన అండర్సన్- టెండూల్కర్ సిరీస్‌లో ప్రసిధ్ ఐదు టెస్టుల్లో మూడింటిలో ఆడి 14 వికెట్లు తీశాడు. కానీ, స్టార్టింగ్ మాత్రం చాలా టఫ్‌గా సాగింది. హెడింగ్లీలో జరిగిన ఫస్ట్ టెస్టులో, ప్రసిధ్ ఎక్కువగా షార్ట్ బాల్స్ వేసి, ఓవర్‌కు ఐదుకు పైగా రన్స్ ఇచ్చేశాడు. ఆ మ్యాచ్ ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ తర్వాత, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో గుడ్-లెంగ్త్ బాల్స్ వేయాలని అతనికి క్లియర్‌గా చెప్పినట్టు అరుణ్ గుర్తుచేశాడు. షాకింగ్ విషయం ఏంటంటే, నెక్స్ట్ మ్యాచ్‌లోనే ప్రసిధ్ తన లెంగ్త్‌ను మార్చుకుని, కంట్రోల్‌తో బౌలింగ్ చేయడం స్టార్ట్ చేశాడు. సరిగ్గా అదే టైమ్‌లో అతన్ని డ్రాప్ చేశారు.బుమ్రా టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చినప్పుడు, ఎవరో ఒకరు తప్పుకోవాల్సిందేనని అరుణ్ ఒప్పుకున్నాడు. కానీ, లార్డ్స్‌లో తీసుకున్న నిర్ణయమే అతనికి నచ్చలేదు. అప్పుడప్పుడే ఫామ్ అందుకుంటున్న ప్రసిధ్ కృష్ణను పక్కనపెట్టి, డెబ్యూ ప్లేయర్ అన్షుల్ కంబోజ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. ఆ టెస్టులో ఇండియా 22 రన్స్‌తో ఓడిపోయింది. గంటకు 140 కి.మీ స్పీడ్‌తో బౌలింగ్ చేసే ఒక బౌలర్, కరెక్ట్ లెంగ్త్ అందుకున్నప్పుడు, అతన్ని ఎంకరేజ్ చేయాలి గానీ, బెంచ్‌కి పరిమితం చేయడం ఏంటని అరుణ్ క్వశ్చన్ చేశాడు."మీరు గేమ్‌కు కాదు, ప్లేయర్‌కు, అతని మైండ్‌సెట్‌కు కోచింగ్ ఇవ్వాలి" అని అరుణ్ స్ట్రాంగ్‌గా చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు పిచ్, కండిషన్స్ ఎలా ఉన్నాయో అర్థమయ్యాక, అతనికి బ్యాకప్‌గా ఉండాలి. ముఖ్యంగా, ఒక మిస్టేక్‌ను సరిదిద్దుకున్నాక అతన్ని టీమ్ నుంచి తీసేస్తే, అది అతని కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీయడమే కాకుండా, లెర్నింగ్ కర్వ్‌ను కూడా పాడు చేస్తుందని అరుణ్ చెప్పుకొచ్చాడు.సిరీస్ డిసైడ్ చేసే ఓవల్ టెస్టులో ప్రసిధ్‌ను మళ్లీ టీమ్‌లోకి తీసుకోగా, ఆ మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. మ్యాచ్ మొత్తంలో 8 వికెట్లు పడగొట్టి, సిరాజ్‌తో కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కుప్ప కూల్చేశాడు. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా సెన్సేషనల్ విక్టరీ కొట్టి సిరీస్‌ను లెవెల్ చేసింది. దీంతో, అరుణ్ చెప్పిన మాటలు 100% కరెక్ట్ అయ్యాయి. సరైన టైమ్‌లో నమ్మకం పెట్టి ఉంటే, ప్రసిధ్ ఈ ఫామ్‌ను ఎప్పుడో అందుకునేవాడు.అయితే, అరుణ్ కామెంట్స్ ప్రసిధ్ టాలెంట్‌ను క్వశ్చన్ చేసేవి కాదు. "గంటకు 140 కి.మీ స్పీడ్‌తో కన్సిస్టెంట్‌గా బౌలింగ్ చేసే ఏ బౌలర్‌కైనా టాలెంట్ ఉంటుంది" అని క్లారిటీ ఇచ్చాడు. ప్రాబ్లమ్ అతని ఎబిలిటీతో కాదు, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో సరైన లెంగ్త్ ఎంచుకోవడంలోనే వచ్చింది. అది కోచింగ్ ద్వారా ఈజీగా సెట్ చేయొచ్చని, దానికోసం అతన్ని డ్రాప్ చేయాల్సిన అవసరం లేదని అరుణ్ స్పష్టం చేశాడు.

# భారత క్రికెట్‌లో కోహ్లీది మరో స్థాయి!



భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఒక అసాధారణ వ్యక్తిత్వమని, ఒక అద్భుతమని మాజీ టీమ్ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. విరాట్ కోహ్లీకి నైపుణ్యంతో పాటు, ఫిట్‌నెస్ అదనపు బలమని అతడు కొనియాడాడు. ఈ మేరకు పాడ్‌కాస్ట్‌లో పలు వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.విరాట్ కోహ్లీ టీమ్ఇండియా కోసం ఎంతో చేశాడు. అతడిలా మరెవ్వరూ చేయలేదు. భారత జట్టు రాబోయే వందేళ్లలో ఆధిపత్యం చెలాయించేలా బాటలు వేశాడు. అతడికి ఎంతో నైపుణ్యం ఉంది. దాంతోపాటు చక్కటి ఫిట్‌నెస్ అతడి సొంతం. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఇది క్రికెట్‌కు ఎంతో అవసరం. కోహ్లీ కేవలం మంచి బ్యాటర్ మాత్రమే కాదు. ఫిట్‌నెస్ విషయంలో అతడో మార్గదర్శి. అతడి వల్లే ఫిట్‌నెస్‌లో భారత జట్టు అత్యున్నత ప్రమాణాలను అందుకుంది. టాలెంట్ ఉన్న ప్రతి ఆటగాడికి ఫిట్‌నెస్‌ను జోడించడం ద్వారా టీమ్ ఇండియా నాణ్యత మరింత మెరుగైంది" అని అన్నాడు. కోహ్లీని ప్రశంసించిన రాయుడు, అతని టెస్టు రిటైర్మెంట్‌పై మాత్రం నిరాశ వ్యక్తం చేశాడు. "నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవడం చాలా తొందరపాటు నిర్ణయం. అతడు కచ్చితంగా ఇంకా ఆడాల్సింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ సిరీస్‌లో అతడు ఉండాల్సింది. ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఫిట్‌నెస్ పరంగా చూసుకుంటే టీమ్ ఇండియాలో సగం మంది ఆటగాళ్లు కూడా అతడంత ఫిట్‌గా లేరు" అని రాయుడు తెలిపాడు.అదే సమయంలో, కోహ్లీ వ్యక్తిగత ఆనందమే తాను కూడా కోరుకుంటున్నానని తెలిపాడు. "కొన్నిసార్లు ప్రజలు భావిస్తారు, వందల సెంచరీలు కొట్టాడని, కోట్ల రూపాయలు సంపాదించాడని అందుకే సంతోషంగా ఉంటాడని. కానీ నిజంగా మనసారా సంతోషంగా ఉండటం వేరే విషయం. నేను కోరుకునేది అతడు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని మాత్రమే" అని తెలిపాడు.అంబటి రాయుడు తన కెరీర్‌లో ఎక్కువ భాగం విరాట్ కెప్టెన్సీ కిందే ఆడారు. 55 వన్డేలు, ఆరు టీ20లు ఆడిన రాయుడు, చెన్నై సూపర్ కింగ్స్ , ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్‌లోనూ మంచి గుర్తింపు పొందారు. అందుకే కోహ్లీపై ఆయన కామెంట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.

## తిరిగి జట్టులోకి వచ్చిన
# జస్ప్రీత్ బుమ్రా



ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయరగా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు.ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది.

**ఆసియా కప్‌కు టీమిండియా జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

# తప్పని పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌ను తప్పించాం

## అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు

టీమిండియా వెటరన్ బ్యాటర్స్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఐపీఎల్ 2025లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అతనికి అవకాశం ఇవ్వకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని అగార్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.అయ్యర్‌కు భారత టీ20 జట్టులో చోటు లేదని, అతని కోసం ఎవర్నీ తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదన్నాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమన్నాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లు తప్పని పరిస్థితుల్లో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడటం దురదృష్టకరం. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. అంతేకాకుండా అతని వల్ల టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి కూడా దురదృష్టకరమే. శ్రేయస్ అయ్యర్ కోసం జట్టులో ఎవర్నీ తప్పించాలి? మీరే చెప్పండి? ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు. అదే సమయంలో మా తప్పు కూడా లేదు. మేం కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం.



ప్రస్తుత పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'టీ20 జట్టును ఎంపిక చేసేటప్పుడు ఐపీఎల్ ప్రదర్శనలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని టెస్ట్ సిరీస్‌ల కారణంగా.. టీ20ల్లో చాలా మంది ఆటగాళ్లు ఆడాల్సి వచ్చింది. దాంతో టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్ల టీ20 సామర్థ్యం తగ్గినట్లు కాదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు టీ20 ఫార్మాట్‌కు అందుబాటులో లేనప్పుడు సంజూ శాంసన్, అభిషేక్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అభిషేక్ అద్భుతమైన ప్రదర్శన తనను పక్కన పెట్టలేని పరిస్థితిని తీసుకొచ్చాడు. అంతేకాకుండా అతని ద్వారా టీమిండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. టీ20 ప్రపంచకప్ తర్వాత శ్రీలంక వేదికగా జరిగిన టీ20 సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు అతను అందుబాటులో ఉండటంతో జట్టులోకి తీసుకున్నాం. సెలెక్షన్ కమిటీగా 15 మందిని ఎంపిక చేయడం మా పని. బ్యాటింగ్ లైనప్ ఎంచుకోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ తలనొప్పి. టీ20 క్రికెట్‌లో భారత్‌కు చాలా డెప్త్, ఆప్షన్స్ ఉన్నాయి.'అని చెప్పుకొచ్చాడు. అగార్కర్ కామెంట్స్‌ను బట్టి చూస్తే శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడనిపిస్తోంది. అదే జరిగితే సంజూ శాంసన్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.



# సఫారీల పతనాన్ని శాసించిన ట్రావిస్ హెడ్

సౌతాఫ్రికాతో తొలి వన్డేలో ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ట్రావిస్ హెడ్ దుమ్మురేపాడు. అనూహ్యంగా బంతితో మెరిసిన ట్రావిస్ హెడ్ నాలుగు వికెట్లతో సఫారీ టీమ్ పతనాన్ని శాసించాడు. ఫీల్డింగ్‌లోనూ కళ్లు చెదిరే రనౌట్ చేశాడు. బ్యాటింగ్‌లోనూ దూకుడుగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తున్నాడు. పార్ట్‌టైమ్ బౌలర్ అయిన ట్రావిస్ హెడ్.. బంతితో మాయ చేశాడు. విధ్వంసకర బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్(0) సిల్వర్ డక్‌గా పెవిలియన్ చేర్చిన ట్రావిస్ హెడ్.. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా తరలించిన డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(6)ను రెండో బంతికే ఔట్ చేశాడు. కేశవ్ మహారాజ్(13)ను క్యాచ్ ఔట్ చేసిన ట్రావిస్ హెడ్..ప్రేనేలన్ సుబ్రాయెన్(1)ను రనౌట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో 9 ఓవర్లు బౌలింగ్ చేసిన ట్రావిస్ హెడ్ 57 పరుగులిచ్చి 4 వికెట్లు తీసాడు. అతని ధాటికి ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 296 పరుగులే చేసింది.ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(81 బంతుల్లో 9 ఫోర్లతో 82) తృటిలో శతకం చేజార్చుకోగా.. టెంబా బవుమా(74 బంతుల్లో 5 ఫోర్లతో 65), మాథ్యూ బ్రిట్జ్‌కే(56 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 57) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆసీస్ బౌలర్లలో ట్రావిస్ హెడ్‌కు తోడుగా.. బెన్ ద్వార్షుయిస్ రెండు, ఆడమ్ జంపా ఓ వికెట్ తీసాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌లో దూకుడైన బ్యాటింగ్‌తో వేగంగా పరుగులు చేస్తుంది. 5 ఓవర్లలోనే ఆసీస్ 50 పరుగులు పూర్తి చేసుకుంది.

# షఫాలీ వర్మకు దక్కని అవకాశం

## వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన బీసీసీఐ



ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్ఇండియా సభ్యుల పేర్లను ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మకు అవకాశం దక్కకపోవడం గమనార్హం. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా %ూా% జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్-బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ విషయానికొస్తే.. అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది. అందరూ ఆశ్చర్యకరంగా భావించే పెద్దపెద్ద మార్పులేవి జరగలేదు. ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%)లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్ గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ చెబుతోంది. మహిళల ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన టీమ్ఇండియా జట్టు ఇదే. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా. రిజర్వ్ ప్లేయర్స్: తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారే. ప్రపంచ కప్‌తో పాటు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా ప్రకటించింది బీసీసీఐ. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది. సయాలి సత్ఘారే ఈ సిరీస్ కోసం జట్టులో చేర్చారు. ఆస్ట్రేలియా సిరీస్ కోసం

ఎంపిక చేసిన భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతీ రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ చారియా సతారే (వికెట్ కీపర్), స్నేహ రానా.



# పరదా' ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది

## ఆడియన్స్ కు డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది: నిర్మాత విజయ్ డొంకాడ

సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత విజయ్ డొంకాడ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పరదా కథని టేకాఫ్ చేయడానికి కారణం?**

–డైరెక్టర్ ప్రవీణ్ నాకు సినిమా బండి నుంచి తెలుసు. ఆనంద మీడియా బ్యానర్ పెట్టిన తర్వాత మేము దుల్కర్ సల్మాన్ తో కలిసి ఒక సినిమా చేయాలనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన అది కుదరలేదు. అయితే ఈ బ్యానర్ లో తొలి సినిమాగా ఒక గుర్తుండిపోయే కథ చెప్పాలని భావించాము. అప్పుడు ప్రవీణ్ పరదా ఐడియా చెప్పారు. చాలా నచ్చింది. తప్పకుండా ఇది గుర్తుండిపోయే సినిమా అవుతుంది. కమర్షియల్ గా ఎంత చేస్తుందనేది ఆడియన్స్ డిసైడ్ చేస్తారు. కథగా మాత్రం నాకు చాలా బాగా నచ్చింది. తెలుగులో చాలా కొత్త అటెంప్ట్ అవుతుంది.

**ఇది నిజంగా జరిగిన కథ?**

–కాదండి. పరదా ఫిక్షనల్ స్టోరీ. అయితే ఈ కథ మొదలవడానికి ఒక ట్రూ ఇన్స్పిరేషన్ ఉంది. అయితే అది ఏంటి అనేది ఇప్పుడే రివిల్ చేయడం లేదు. మీరు సినిమాలో చూసినప్పుడు తెలుస్తుంది.

**ఈ కథలో అనుపమ గారిని తీసుకోవాలని ఆలోచన ఎవరిది?**

–నేను, డైరెక్టర్ కలిసి తీసుకున్న నిర్ణయం. ఈ కథ అనుకున్నప్పుడే అనుపమ పర్ఫెక్ట్ ఆప్ట్ గా ఉంటుందని మేమిద్దరం అనుకున్నాం. అనుపమ కథ విన్న వెంటనే ఓకే చెప్పారు.

–కథ వినగానే చాలా కనెక్ట్ అయ్యారు. ఫస్ట్ కాపీ చూసి ఈ సినిమా తన కెరీర్ లో బెస్ట్ సినిమా అవుతుందని చాలా ఎమోషనల్ అయ్యారు. చాలా ఓన్ చేసుకొని ప్రమోషన్స్ చేశారు. అలాగే దర్శన, సంగీత గారి పాత్రలు కూడా అద్భుతంగా వుంటాయి. సంగీత గారు చాలా మంచి సపోర్ట్ ఇచ్చారు.

– దుల్కర్ టీం ఈ సినిమా చూశారు. మలయాళంలో దుల్కర్ రిలీజ్ చేస్తున్నారు. తప్పకుండా ఈ సినిమా మలయాళం లో కూడా చాలా మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుందని నమ్మకం ఉంది.

**పరదాపై ఎలాంటి నమ్మకంతో ఉన్నారు?**

–ఈరోజుల్లో కంటెంట్ నచ్చితేనే ఏ సినిమా అయినా చూస్తున్నారు. ఈ సినిమా కథ చాలా కొత్తగా ఉండబోతుంది. అలాగే ప్రతి సీన్, క్యారెక్టర్ బిహేవియర్ కొత్తగా ఉంటుంది. డిఫరెంట్ సినిమాని ప్రేక్షకులు చూస్తారనే దానికి ఈ సినిమా పర్ఫెక్ట్ గా మ్యాచ్ అవుతుంది.

**ఈ సినిమాని చాలామందికి చూపించి వాళ్ళ ఫీడ్ బ్యాక్ తీసుకుని ఎడిట్ చేశారని విన్నాం?**

–అవునండి. అది నేను సురేష్ బాబు



గారి దగ్గర నేర్చుకున్నాను. ఈ సినిమాని చాలామందికి చూపించి వాళ్ళ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది. అలాగే సురేష్ బాబు గారు, రానా గారు చూశారు. చాలా వాల్యుబుల్ సజెషన్స్ ఇచ్చారు. వాళ్ళ సజెషన్స్ తీసుకున్న తర్వాత సినిమా ఇంకా బెటర్ అయ్యింది.

**డిఓపి మృదుల్ గురించి?**

–మృదుల్ అద్భుతమైన టెక్నీషియన్. ఇది ఫిమేల్ సెంట్రిక్ సినిమా కాబట్టి తన సెన్సిబిలిటీస్ కూడా చాలా హెల్ప్ అయ్యాయి. తను చాలా హార్డ్ వర్కర్. ప్యాకప్ అయ్యేంతవరకు ఫోన్ కూడా చూడదు. అంత ఫోకస్ గా వర్క్ చేస్తుంది. మనాలి, లడక్. ధర్మశాల, ఢిల్లీ లాంటి లొకేషన్స్ లో సినిమాని షూట్ చేసాం. సినిమాలో చాలా మంచి విజువల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

–గోపిసుందర్ ఈ కథ విన్ షాక్ అయ్యారు. ఆయన కంటెంట్ చాలా కనెక్ట్ అయ్యారు. అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు.

**పరదా కథ గురించి ఒక లైన్లో చెప్పాలంటే?**

–పరదా కల్చర్ ని ఫాలో అవుతున్న ఓ అమ్మాయి. ఆ అమ్మాయికి ఊర్లో ఒక సమస్య వస్తుంది. ఆ సమస్యకి ఆ అమ్మాయి పరిష్కారం ఎలా వెతుక్కుంది అనేది కథ.

**అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ ఏమిటి?**

–రెండు స్క్రిప్స్ జరుగుతున్నాయి. ప్రవీణ్ తో ఒక స్క్రిప్ జరుగుతుంది. రిలేషన్ షిప్ థ్రిల్లర్. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది.

## ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ చేతుల మీదుగా 'బరాబర్ ప్రేమిస్తా' నుంచి 'గుంజి గుంజి' అంటూ సాగే పాట విడుదల

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నూతన చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తుండగా.. కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి.

ఆడియో ప్రమోషన్స్‌లో భాగంగా గతంలో 'రెడ్డి మామ' అంటూ ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేయడం, అది యూట్యూబ్‌లో ట్రెండ్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక తాజాగా సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ 'గుంజి గుంజి' అంటూ సాగే ఓ యూత్ ఫుల్, మాస్, ఎనర్జిటిక్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు రోల్ రైడా సాహిత్యాన్ని అందించగా.. ఆర్ఆర్ ధృవన్ బాణీని సమకూర్చడమే కాకుండా స్వయంగా ఆలపించారు. ఇక ఈ లిరికల్ వీడియో చూస్తుంటే గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో చంద్రహాస్ అదిరిపోయేలా స్టెప్పులు వేసినట్టు కనిపిస్తోంది. ఇక ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం బన్నీ వాస్ మాట్లాడుతూ .. 'చంద్రహాస్ నటించిన 'బరాబర్ ప్రేమిస్తా' చిత్రం నుంచి 'గుంజి గుంజి' అనే పాటను రిలీజ్ చేశాను. సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లో ఈ చిత్రం రాబోతోంది. ధృవన్ ఈ మూవీకి మంచి సంగీతం ఇచ్చారు. ధృవన్ నా మూవీకి కూడా పని చేస్తున్నారు. రోల్ రైడా మంచి లిరిక్స్ ఇచ్చారు. ఈ పాటను అందరూ ఎంజాయ్ చేసేలా చిత్రీకరించారు. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. మేకర్స్ అతి త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## అధికారం, స్నేహం, ద్రోహం చుట్టూ తిరిగే అంశాలతో రూపొందిన సెన్సేషనల్ వెబ్ సిరీస్ 'మయసభ'

### ఇండియాలో టాప్ 3 ప్లేస్‌లో ట్రెండింగ్

'మయసభ: రైజ్ ఆఫ్ టైటాన్స్' ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది, ఆగస్టు 11–17, 2025 వారానికి గానూ ఓర్మాక్స్ మీడియా ఓ సర్వేని వెల్లడించింది. భారతదేశంలో అత్యధికంగా వీక్షించబడిన స్ట్రీమింగ్ షోల



జాబితాలో 'మయసభ' 3వ స్థానంలో ఉందని ఓర్మాక్స్ ప్రకటించింది. ఇప్పటికే ఈ సిరీస్ 2.8 మిలియన్ల వీక్షణలతో పాన్–ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించింది. భాషా సరిహద్దుల్ని చెరిపేస్తూ అన్ని ప్రాంతాల ప్రేక్షకుల్ని 'మయసభ' మెప్పిస్తోంది. దేవా కట్టా, కిరణ్ జే కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మయసభ సిరీస్‌లో కాకర్ల కృష్ణమ నాయుడు (ఆది పినిశెట్టి పోషించారు), ఎంఎస్ రామి రెడ్డి (చైతన్య రావు) ప్రయాణాన్ని అందరూ చూసి ఆశ్చర్యపోయారు. వారిద్దరి మధ్య ఏర్పడిన బంధం, స్నేహంతో వేసిన అడుగులు, వారి గమ్యం, లక్ష్యం, రాజకీయ చదరంగం ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. హిట్‌మెన్ & ప్రూడోస్ ప్రొడక్షన్స్ LLP బ్యానర్‌పై దేవా కట్టా తీసిన ఈ సిరీస్‌లో దివ్య దత్తా, సాయికుమార్, నాజర్, శత్రు, రవీంద్ర విజయ్, తాన్య రవిచంద్రన్ వంటి స్టార్ తారాగణం నటించింది. ఉత్కంఠభరితమైన కథాంశం, డిఫరెంట్ పాత్రలు, ఇంటెన్స్ ఎమోషనల్ డ్రామాతో మయసభ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సిరీస్ ఇప్పుడు సోనీ LIVలో ప్రత్యేకంగా ప్రసారం అవుతోంది. అందరూ మెచ్చుకుంటున్న ఈ సిరీస్‌ను మిస్ అవ్వకండి.

## సుందరకాండ'లో స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను

### సినిమా చాలా ఎంటర్‌టైనింగ్ గా ఉంటుంది
### ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు: హీరోయిన్ శ్రీ దేవి విజయ్ కుమార్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ దేవి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**రీఎంట్రీలో కూడా హీరోయిన్ గా వస్తున్నారు ..ఎలా ఫీలవుతున్నారు?**

–చాలా హ్యాపీగా ఉంది. ఏ యాక్టర్ కైన మంచి క్యారెక్టర్ చేయాలని ఉంటుంది. ఏదైనా క్యారెక్టర్ స్ట్రాంగ్ గా ఉండాలి. ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నాను.

–అన్ని చోట్ల నుంచి చాలా మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఇది చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా కొత్త పాయింట్ తో వస్తున్న ప్రాజెక్టు. ఒక ఆడియన్ గా ఈ సినిమా నాకు చాలా నచ్చింది. అవుట్ పుట్ చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఫ్రెష్ కంటెంట్. అందరూ థియేటర్ కి వెళ్లి చాలా ఎంజాయ్ చేయొచ్చు.

**మీరు సినిమాలకి బ్రేక్ ఇవ్వడానికి కారణం ఏమిటి?**

–నేను హీరోయిన్ గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకున్నాను. పెళ్లి ఇంట్లో ముందుగానే ప్లాన్ చేశారు. తర్వాత అమ్మాయి పుట్టింది. అలా సినిమాలకి ఒక బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత టీవీలో కొన్ని ప్రోగ్రామ్స్ చేశాను. ఇన్ని సంవత్సరాల గ్యాప్ తర్వాత స్క్రీన్ మీద చూసుకోవడం చాలా ఎక్సైటింగ్ గా ఉంది.

–లాస్ట్ ఇయర్ ఈశ్వర్ సినిమా రీ రిలీజ్ అయింది. అది కూడా చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది.

–ఇప్పుడు మా అమ్మాయి పెద్దదయింది. మరిన్ని సినిమాలు చేయడానికి అవకాశం దొరికింది.

**సుందరకాండలో మీ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

–డైరెక్టర్ గారు ఈ కథ చెప్పగానే షాక్ అయ్యాను. చాలా కొత్త స్క్రిప్ట్. కొంచెం సమయం కావాలని అడిగాను. కానీ డైరెక్టర్ గారు అంత టైం ఇవ్వలేదు. ఆయన చాలా కాన్ఫిడెంట్ గా గా ఉన్నారు. చెప్పినట్టే అద్భుతంగా తీశారు. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి ఎంటర్టైనర్ ఇది.

–నా క్యారెక్టర్ లో చాలా డిఫరెంట్ ఎమోషన్స్ ఉన్నాయి. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. ఇందులో ఫిమేల్ క్యారెక్టర్స్ అన్నీ చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి.

– ఇందులో ఈ స్కూల్ డ్రెస్ వేసుకునే అవకాశం వచ్చింది. అది చాలా మెమొరబుల్ ఎక్స్పీరియన్స్. చాలా ఫోటోలు తీసి దాచుకున్నాను. ఇది ఒక మెమొరబుల్ క్యారెక్టర్. ఇప్పటివరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు.

**ఇండస్ట్రీలో అప్పటికి ఇప్పటికి ఎలాంటి మార్పులు గమనించారు?**

–అప్పటికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. మొత్తం మారిపోయింది. ఇప్పుడు టెక్నికల్ గా ఇంకా ఈజీ అయింది. డైరెక్షన్ డిపార్ట్మెంట్ వర్కింగ్ స్టైల్ మారింది. నాకు అంతా కొత్తగా అనిపించింది.

**నారా రోహిత్ గారి గురించి?**

–నారా రోహిత్ గారు నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఆయన చాలా కూల్ ఉంటారు. చాలా మంచి పర్సన్. ఆయనతో వర్క్ చేయడం చాలా హ్యాపీనెస్ ఇచ్చింది.

**డైరెక్టర్ వెంకీ గురించి?**

– వెంకీ గారికి ఇది మొదటి సినిమా. కానీ చాలా ఎక్స్పీరియన్స్ ఉన్న డైరెక్టర్ లాగా తీశారు. ఆయన విజన్ చాలా క్లియర్ గా ఉంది. తనకి ఏం కావాలో క్లారిటీ ఉంది. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీరు తెలుగు చాలా చక్కగా మాట్లాడుతున్నారు?**

–నేను హీరోయిన్ గా తెలుగులోనే ఎక్కువ సినిమాలు చేశాను. అలాగే మా అమ్మగారు తెలుగులో ఎక్కువ వర్క్ చేశారు. మా ఇంట్లో తెలుగులోనే మాట్లాడుతూ ఉంటాం. నేను ఈశ్వర్ టైంలోనే తెలుగు నేర్చుకున్నాను.

**లియోన్ జేమ్స్ మ్యూజిక్ గురించి?**

–లియోన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో సిద్ శ్రీరామ్ పాడిన పాట నాకు చాలా ఇష్టం. ఇందులో ప్రతి పాట చాలా డిఫరెంట్ గా ఉంటుంది. అలాగే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అదిరిపోతుంది. ఈ సినిమాకి మ్యూజిక్ ప్లస్ పాయింట్.

**మీరు ఈశ్వర్ టైం లో ఎలా ఉన్నారో ఇప్పుడు అలాగే ఉన్నారు హెల్త్ సీక్రెట్ ఏంటి?**

–ఆనందంగా ఉండడం. దాంతో పాటు గాడ్ బ్లెస్సింగ్ కూడా అనుకుంటాను. ఈ సినిమా కోసం ఒక నెల రోజులు ముందుగానే డైట్ ప్లాన్ చేశాను.

**ప్రభాస్ గారు మీరు ఒకేసారి ఈశ్వర్ సినిమాతో లాంచ్ అయ్యారు.. మీ మధ్య ఫ్రెండ్షిప్ ఎలా ఉంది?**

–ఫ్రెండ్షిప్ అలానే వుంది. ప్రభాస్ గారు ఇప్పుడు ఇంకా బిగ్ స్టార్ అయ్యారు. అయినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు లేదు. ఇప్పటికి కూడా ఆయన చిన్నపిల్లాడిలానే నవ్వుతూ మాట్లాడతారు. ఈశ్వర్ సినిమా సమయంలోనే ఆయన పెద్ద సూపర్ స్టార్ అవుతారని మేమంతా అనుకున్నాం. ఆ సినిమా సక్సెస్ టూర్ కి వెళ్తున్నప్పుడు చాలా పెద్ద ఎత్తున జనం వచ్చేవారు. మేము ఊహించినదానికంటే ఆయన పెద్ద స్టార్ అయ్యారు. నిజంగా అదొక బ్లెస్సింగ్.

**ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలనుకుంటున్నారు?**

–నాకు అన్ని రకాల క్యారెక్టర్స్ చేయాలని ఉంది. కథలో మంచి ప్రాధాన్యత వుండే స్ట్రాంగ్ క్యారెక్టర్స్ చేయాలని భావిస్తున్నాను.



## సరికొత్త డార్క్ కామెడీ థ్రిల్లర్ మూవీ "గుర్రం పాపిరెడ్డి" నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో "గుర్రం పాపిరెడ్డి" సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ రోజు "గుర్రం పాపిరెడ్డి" సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' పాట ఎలా ఉందో చూస్తే – 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్ తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుందీ పాట.

## సుహాస్ బర్త్ డే సందర్భంగా 'మండాడి' నుంచి స్పెషల్ పోస్టర్.. శరవేగంగా చిత్రీకరణ

ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నుండి 16వ ప్రాజెక్ట్‌గా 'మండాడి' హై–ఆక్టేన్ మూవీగా రాబోతోన్న సంగతి తెలిసిందే. 'సెల్ఫీ' ఫేమ్ మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూరి, సుహాస్ అద్భుతమైన పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ ఇంటెన్స్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఒక ల్యాండ్‌మార్క్ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. శక్తివంతమైన ప్రదర్శనలు, గొప్ప విజువల్స్, భావోద్వేగభరితమైన కథనంతో 'మండాడి'ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. తెలుగు నటుడు, యంగ్ హీరో సుహాస్ తన కెరీర్‌లో మొదటిసారిగా విలన్ పాత్రను పోషిస్తున్నారు. అతని పుట్టినరోజు సందర్భంగా 'మండాడి'టీం శుభాకాంక్షలు తెలిపింది. ఈ చిత్రం కోసం సుహాస్ తన లుక్స్ మొత్తాన్ని మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు వచ్చిన పోస్టర్లు, కొత్త లుక్ ఇప్పటికే దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బర్త్ డే విషెస్ చెబుతూ వదిలిన ఈ కొత్త పోస్టర్ కూడా అందరినీ మెప్పించేలా ఉంది. సూరి, సుహాస్‌లతో పాటు మహిమా నంబియార్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ వంటి అనుభవజ్ఞులైన ప్రతిభావంతులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. క్రీడ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మనుగడ,



వ్యక్తిగత గుర్తింపు, అజేయమైన మానవ స్ఫూర్తి వంటి అంశాలను ప్రధానంగా చూపించనున్నారు. ఈ మూవీకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎస్.ఆర్. కతిర్ ఐ.ఎస్.సి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. పీటర్ హెయిన్ తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలను కంపోజ్ చేస్తున్నారు. ఎడిటింగ్ ప్రదీప్ ఇ. రాఘవ్, ప్రొడక్షన్ డిజైన్ డి.ఆర్.కె. కిరణ్, వి.ఎఫ్.ఎక్స్ ఆర్. హరిహర సుతాన్ నిర్వహిస్తున్నారు. నిర్మాతలు త్వరలో సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756